తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి

శనివారం 18 జూలై 2026 | పేజీలు : 8


## చుంచుపల్లిలో రెచ్చిపోయిన రౌడీలు..

### యువకుడిని కిడ్నాప్ చేసి దారుణ దాడి!

- కారు అద్దాలు ధ్వంసం..
- బైక్‌పై తీసుకెళ్లి కర్రలు, రాళ్లతో దాడి..
- పోలీసులకు బాధితుడి ఫిర్యాదుభద్రాద్రి







**చుంచుపల్లి, జూలై 17 (జనంసాక్షి):**
చుంచుపల్లి మండలం విద్యానగర్?రామాంజనేయ కాలనీలో శుక్రవారం రాత్రి దుండగులు రెచ్చిపోయి ఓ యువకుడిపై దాడికి పాల్పడ్డారు. కారులో స్నేహితుడితో కలిసి మాట్లాడుకుంటున్న రాహుల్‌పై గుర్తు తెలియని వ్యక్తులు అకస్మాత్తుగా దాడి చేసి, కారు అద్దాలను ధ్వంసం చేయడంతో పాటు అతడిని బైక్‌పై బలవంతంగా తీసుకెళ్లి కర్రలు, రాళ్లతో తీవ్రంగా కొట్టిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.బాధితుడి స్నేహితుడు తెలిపిన వివరాల ప్రకారం.. తాము కారులో కూర్చొని మాట్లాడుకుంటుండగా ఇద్దరు వ్యక్తులు వచ్చి రాహుల్ ఎవరో అడిగారని, కొద్దిసేపటికే పదిమందికి పైగా వ్యక్తులు అక్కడికి చేరుకుని కారు అద్దాలను ధ్వంసం చేసి ఇద్దరినీ బయటకు లాగి దాడి చేశారని తెలిపారు. అనంతరం రాహుల్‌ను బైక్‌పై ఎక్కించుకుని గాంధీ కాలనీలోని గ్యాస్ గోడౌన్ సమీపానికి తీసుకెళ్లి కర్రలు, రాళ్లతో విచక్షణార హితంగా కొట్టి అక్కడే వదిలేశారని చెప్పారు. స్నేహితుల సహాయంతో రాహుల్‌ను అక్కడి నుంచి రక్షించి తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు. రాహుల్ మాట్లాడుతూ.. తాను హైదరాబాద్‌లో ఉంటున్నానని, ఇటీవలే కొత్తగూడెం వచ్చినట్లు తెలిపారు. గతంలో జరిగిన చిన్నపాటి ఘర్షణను మనసులో పెట్టుకుని గాంధీ కాలనీకి చెందిన సుమారు పది మంది తనపై ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు.ఈ ఘటనలో కారు అద్దాలు ధ్వంసం కావడంతో పాటు తనపై దాడి జరిగిన విషయమై చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు రాహుల్ తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు.



## పామాయిల్ ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం..

### ఇద్దరికీ తీవ్ర గాయాలు..

**దమ్మపేట జూలై 17 (జనంసాక్షి):**
దమ్మపేట మండలం అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఫ్యాక్టరీలోనీ బాయిలర్ కు సంబంధించిన వ్యూ గ్లాస్ పేలిపోవడంతో ఇద్దరు వ్యక్తులపై వేడి నీరు పడి శరీరం కాలిపోయింది.ఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం మల్టిపుల్ ఎఫెక్ట్ ఏవాపరేటర్ వేడి నీరు ప్రవహించే పైపులైను మరమ్మత్తులు చేసే క్రమంలో ఒక్కసారిగా పైపులైను పేలిపోవడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.వెంటనే ఫ్యాక్టరీ మేనేజర్ నాగబాబు హుటాహుటిన సత్తుపల్లి ప్రైవేటు ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




## మర్రిగూడ మహిళా సమైక్యలో అకౌంటెంట్‌పై ఆరోపణల

### అకౌంటెంట్ తీరుపై వీవోఏలు, ఓబీల తీవ్ర ఆరోపణలు

### 'రావే... పోవే...' అంటూ అవమానాలు.. 'తొలగిస్తా' అంటూ బెదిరింపులని ఆరోపణ

### కార్యాలయానికి రావాలంటేనే భయపడే పరిస్థితి

### కనీస వసతులు లేక ఇబ్బందులు.. ఏపీఎం స్పందనపై సభ్యుల అసంతృప్తి

**మర్రిగూడ,జూలై 17(జనంసాక్షి)**
మర్రిగూడ మండల మహిళా సమైక్య కార్యాలయంలో అకౌంటెంట్ వ్యవహార శైలిపై వీవోఏ, ఓబీ లు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. కార్యాలయంలో సిబ్బందిని గౌరవించకుండా దురుసుగా ప్రవర్తించడం, అవమానకర పదజాలంతో సంబోధించడం, బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. దీంతో కార్యాలయానికి రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల నిర్వహించిన సమీక్ష సమావేశంలో కార్యాలయంలో తాగునీరు,కనీస వసతులు కూడా లేవని ప్రశ్నించిన వీవోఏలపై అకౌంటెంట్ దుర్భాషలాడారని సభ్యులు ఆరోపించారు. సమావేశం జరుగుతున్న సమయంలో అక్కడే ఉన్న ఏపీఎం పరిస్థితిని గమనించినప్పటికీ స్పందించలేదని, సమస్యలను పరిష్కరించే ప్రయత్నం కూడా చేయలేదని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతి సమావేశంలో "రావే... పోవే..." వంటి అవమానకర పదాలతో సంబోధిస్తూ, "నేను చెప్పిందే వినాలి... లేకుంటే మిమ్మల్ని తొలగిస్తా" అంటూ బెదిరిస్తున్నారని ఓబీలు ఆరోపించారు. మహిళా సమైక్యలో పనిచేస్తున్న సిబ్బందికే గౌరవం లేకుండా వ్యవహరించడం వల్ల తీవ్ర మనస్తాపానికి గురవుతున్నామని తెలిపారు. ఇటీవల ధాన్యం కొనుగోలు మిగతా 2లో

## భూతవైద్యంకు గిరిజన గర్భిణీ ప్రాణాలు బలి

- సత్వర వైద్య చికిత్స అందించినా దక్కని ఫలితం..
- పోస్టుమార్టం నిర్వహించకుండా మృతదేహం అప్పగింత..



**భద్రాచలం జూలై 17 (జనంసాక్షి)**
బూతవైద్యుడు చేసిన పనికి ఓ నిండు గిరిజన గర్భిణీ బలైంది. ఛత్తీస్గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా, కుంట మండలం మారాయిగూడెం గ్రామానికి చెందిన కురసం హెంకీకి భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యులు మెరుగైన వైద్య చికిత్స అందించినప్పటికీ ఆమె మూడు రోజుల పాటు మృత్యువుతో పోరాడుతూ గురువారం రాత్రి మృతి చెందింది. హెంకీకి మారాయిగూడెంలో చికిత్స పేరుతో గొంతును బలంగా కొరకడంతో ఆమె శ్వాసకోస సమస్య, ఇన్‌ఫెక్షన్‌కు గురైంది. దీంతో ఆమెను కుటుంబ సభ్యులు ఈ నెల 13న భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. దీంతో వైద్యులు ఆమెకు శస్త్ర చికిత్స నిర్వహించి ఐసీయులో ఉంచి గత మూడు రోజులుగా వైద్యం అందిస్తున్నారు. కాగా ఆమె పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. ఆసుపత్రికి చేరినప్పటి నుంచే మహిళ పరిస్థితి అత్యంత విషమంగా ఉందని, మూఢనమ్మకాలను నమ్మి ప్రాణాలు కోల్పోవద్దని అనారోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులు లేదా అర్హత కలిగిన వైద్యులను సంప్రదించాలని వైద్యులు ప్రజలకు సూచించారు. అయితే, భూత వైద్యుడి పేరు వెల్లడించేందుకు మృతురాలి బంధువులు నిరాకరించినట్లు సమాచారం. దీంతో పోస్టుమార్టం నిర్వహించకుండా మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిసింది.

## అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి

**మోత్కూర్ జూలై 16 (జనంసాక్షి)**
అర్హులైన ఒక్క నిరుపేద కుటుంబం కూడా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దూరం కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు.
గురువారం మోత్కూర్ మండలం అనాజిపురం గ్రామంలోని జంగాల కాలనీలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల పరిస్థితిని దగ్గరగా పరిశీలించి, అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కాలనీలో మొత్తం ఎన్ని గుడిసెలు ఉన్నాయో, రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు ఎన్ని కుటుంబాలు అర్హులయ్యాయో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుడిసెలను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడి వారి జీవన పరిస్థితులను పరిశీలించారు.తర్వాత మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్, పనులు ఎప్పుడు ప్రారంభించారో, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు బిల్లులు విడుదలయ్యాయా లేదా అనే విషయంపై కూడా ఆరా తీశారు.
నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి త్వరితగతిన గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులకు, అధికారులకు కలెక్టర్ సూచించారు. అర్హత ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రయోజనం చేరేలా ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పనిచేయాలని స్పష్టం చేశారు.



# పనకబండ గ్రామంలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం

**మోత్కూరు జూలై 17 (జనంసాక్షి)**
పనకబండ గ్రామంలో గ్రామ భద్రతను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఘనంగా ప్రారంభించారు. ఇటీవల కాలంలో గ్రామ పరిసరాల్లో దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ లోతుకుంట రేణుక?అనిల్ కుమార్ ముందడుగు వేసి, శాలిమార్ హెచరీస్ (శాలిమార్ ఫౌండేషన్) ను సంప్రదించి గ్రామానికి సీసీ కెమెరాలు మంజూరు చేయాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన శాలిమార్ ఫౌండేషన్ గ్రామానికి ఎనిమిది సీసీ కెమెరాలను అందించి వాటి ఏర్పాటు పూర్తిచేసింది. అనంతరం కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల పోలీసు శాఖ అధికారులను ఆహ్వానించగా, వారు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్‌ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. గ్రామాల్లో నేరాల నియంత్రణ, దొంగతనాల నివారణ, నేరస్థుల గుర్తింపు, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామాభివృద్ధికి సర్పంచ్ తీసుకుంటున్న చర్యలను అభినందిస్తూ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్‌ఇన్‌స్పెక్టర్, సర్పంచ్ లోతుకుంట రేణుక?అనిల్ కుమార్, ఉపసర్పంచ్ రాధారావు మల్లేశం, వార్డు సభ్యుడు బోటిక ధనంజయ్, గ్రామ కార్యదర్శి అలివేలు, గ్రామస్తులు బత్తిని మహేష్, నల్లపోగుల వెంకన్న, వడ్డేపల్లి పరశురాములు, పొన్నెబోయిన నరసయ్య, కారిపోతుల చంద్రయ్య, వల్లందాస్ భాష, ఎం.డి. అక్బర్, పంగ ఏకస్వామి, ఓర్సు వెంకటేష్, బుష్పాక సైదులు, నల్ల లింగయ్య, గట్టు స్వామి, రాంపాక నరసయ్య, మహేశ్వరం నికిత, బత్తిని మల్లేష్, ఓర్సు నరసింహ, జేసీబీ పైళ్ల మచ్చగిరి, ముక్కామల నరసింహ, ముక్కామల రాజమల్లు, సిబ్బంది యాదగిరి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మర్రిగూడ మహిళా సమైక్యలో
# అకౌంటెంట్‌పై ఆరోపణల

కేంద్రానికి సంబంధించిన నిధుల డ్రా ప్రక్రియలో కూడా అకౌంటెంట్ జోక్యం చేసుకుని కోశాధికారిని దుర్భాషలాడి అవమానించారని ఆరోపించారు. కార్యాలయంలో అధికార దుర్వినియోగం జరుగుతోందని, ప్రతి విషయంలో పెత్తనం చేస్తూ సభ్యులను ఒత్తిడికి గురిచేస్తున్నారని వారు పేర్కొన్నారు.కార్యాలయంలో తాగునీరు, కూర్చోవడానికి సరిపడా కుర్చీలు వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో సమావేశాలకు వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు తెలిపారు. పలుమార్లు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు కనిపించడం లేదని ఆరోపించారు.మహిళల సాధికారత కోసం పనిచేయాల్సిన మహిళా సమైక్యలోనే మహిళలను అవమానించే పరిస్థితులు నెలకొనడం బాధాకరమని సభ్యులు పేర్కొన్నారు. అకౌంటెంట్ వ్యవహారంపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు వెంటనే సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు నిర్ధారించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వీవోఏలు, ఓబీలు, ఎంఎస్ సభ్యులు డిమాండ్ చేశారు.

# వర్షపు నీటిని ఒడిసి పట్టాలి
## మున్సిపల్ కమిషనర్ కే రవీందర్ రెడ్డి

**హాలియా జనంసాక్షి జూలై 18**
వర్షపు నీటిని ఒడిసి పట్టాలని హాలియా మున్సిపల్ కమిషనర్ కే రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు హాలియాలో జల సంచ య్ జనబాగీ దా రి కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షపు నీటివి ఒడిసి పట్టాలని ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు నీటి సంరక్షణ ప్రతి పౌరుడు బాధ్యత అని. భవిష్యత్ తరాలకు నీటి కాపాడుకోవడం అత్యవసర మనీ.తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది స్వయం సహాయక సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపక్కల వ్యర్థాలకు అడ్డాగా ప్రయాణికులకు తీవ్ర అవస్థ

**వలిగొండ, జూలై 17 (జనంసాక్షి)**
వలిగొండ నుండి దాసిరెడ్డిగూడెం వెళ్లే రహదారి పక్కన వ్యర్థాలకు అడ్డగా మారడం వల్ల ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపక్కల వ్యర్థాలు వేయడం వల్ల కుక్కలకు, కోతులకు అడ్డాగా మారి రహదారిపై వెళ్లే ప్రయాణికుల పైన దాడి చేయడం జరుగుతుందని అన్నారు. కాలనీవాసులు కి దుర్వాసనతో ఇబ్బంది అవుతుందని అన్నారు. ఈ విషయం పైన అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చేయాలని ప్రయాణికులు, కాలనీవాసులు కోరుతున్నారు.



## నిమ్మల నాగలక్ష్మి కుటుంబానికి ఆర్థిక సహాయం

**పి.ఏ.పల్లి,జూలై 17(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు నిమ్మల శంకర్ భార్య నిమ్మల నాగలక్ష్మి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు.ఈ సందర్భంగా అంగడిపేట మాజీ సర్పంచ్ సరస్వతి పాండు నాయక్ శంకర్ కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు,పోతిరెడ్డిపల్లి సర్పంచ్ తూటిపల్లి సత్తెమ్మ నాగేష్, అంగడిపేట సర్పంచ్ రమావత్ చిరంజీవి, కాంగ్రెస్ నాయకులు వంగాల వెంకట్ రెడ్డి,తాళ్ల మల్లయ్య,నిమ్మల సత్యనారాయణ, కోప్పేర ముత్తయ్య,తాళ్ల అంజయ్య, పిట్టల మొగలయ్య,టి.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**వలిగొండ, జూలై 17 (జనంసాక్షి)**
ప్రభుత్వం బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల అశోక్అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ విద్యార్థులకు ప్రభుత్వం బకాయి పడ్డ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, విద్యాశాఖను ముఖ్యమంత్రి దగ్గర ఉన్నందున వారు దీనిపై తక్షణమే చొరవ చూపి నిధులు విడుదల చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనగణలో భాగంగా కులగనన కూడా చేయాలని డిమాండ్ చేశారు. దీనితో భారతదేశవ్యాప్తంగా ఏ కులం వారు ఎంత జనాభా ఉన్నారో తెలుస్తుందని జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధులు కేటాయించి బీసీలను అభివృద్ధి పరచడంలో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం మండల కన్వీనర్ గా ఓర్సు స్వామి, కో కన్వీనర్లుగా చొప్పరి వెంకటేశం, భీమ గాని శ్రీనులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కన్నబోయిన రాములు, మచ్చ లక్ష్మీనారాయణ, కొయ్యగుర రాంమల్లు , కన్నెబోయిన పృథ్వి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**బీబీనగర్ జనంసాక్షి**
కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన విధానాల వైఫల్యాలను బిజెపి కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి అన్నారు. శుక్రవారం బీబీనగర్ మండల కేంద్రంలో నిర్వహించిన బిజెపి మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అవినీతిమయమైన పాలన అందించడం వల్లే ప్రజలు వారిని తిరస్కరించారని, ప్రస్తుతం ఆ పార్టీని మళ్లీ కోరుకునే పరిస్థితి ప్రజల్లో లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తాము గొప్పగా ప్రకటించిన 6 గ్యారంటీలను అమలు చేయలేక చేతులెత్తేసిందని మండిపడ్డారు. దీనివల్ల ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని అన్నారు. 2028లో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా కార్యకర్తలు బూత్ స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై నిలదీయాలని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ గడిచిన 12 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లలో చేయని ఎన్నో అభివృద్ధి పనులను మోదీ ప్రభుత్వం చేసి చూపించిందని, ఆ విషయాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బీబీనగర్ లో 1400 కోట్లతో ఎయిమ్స్ ఆసుపత్రి, 2024లో మెడికల్ కళాశాల ఏర్పాటు, హైదరాబాద్ - వరంగల్ 6 లైన్ల జాతీయ రహదారి నిర్మాణం. భువనగిరి పాస్‌పోర్ట్ కేంద్రం, కేంద్రీయ విద్యాలయం, యాదాద్రి భువనగిరి కిల్లాకు రోప్‌వే మంజూరు. కేంద్ర ప్రభుత్వంతోనే సాధ్యమైందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ బోయిపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఇంజమూరి ప్రభాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ,ముష్కి సుధాకర్ రెడ్డి, చింతపట్ల ఉప్పల చారి, జిల్లా ఓబీసీ అధ్యక్షులు పసులాది రామచంద్ర, జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ సూరకంటి జంగారెడ్డి, బిజెపి మండలాధ్యక్షుడు భువనగిరి సదానందం గౌడ్, మండల ఉపాధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్ , నాయకులు కొలను లక్ష్మారెడ్డి, గాదె లింగారెడ్డి, బిచ్చాయా నాయక్, మంగళపల్లి గోపాల్ ధర్మారెడ్డి, భూత్ అధ్యక్షులు ఎరుకల దర్శన్, మైసయ్య, అశోక్,, బర్మా గణేష్, నాగరాజు, మోతె కుమార్, రమేష్ పాల్గొన్నారు.



# సూర్యాపేట అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి



## జానకమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

**హాలియా జనంసాక్షి జూలై 17**

సీనియర్ కాంగ్రెస్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి గారి అత్తయ్య ఇటీవల కాలంలో మరణించడంతో. శుక్రవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి జానకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డి కాకునూరు నారాయణ గౌడ్ అనుముల మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు రావుల శ్రీను కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి కౌన్సిలర్ సలహదారు చితిపోలు కరుణాసాగర్ మజ్హర్ మైనుద్దీన్ ఎడవెల్లి రంజిత కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**సాగర్‌లో సమీక్ష సమావేశంలో జానారెడ్డి సూచన**



**నాగార్జునసాగర్, జూలై 17 జనంసాక్షి :**

నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శిబిర కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం సమీక్ష సమావేశంలో బూత్ స్థాయి సమన్వయకర్తలతో కలిసి మాజీ ప్రతిపక్ష శాసనసభా నాయకుడు కె. జానారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజలకు మరింత చేరువగా పనిచేస్తూ ప్రతి కార్యకర్త సమన్వయంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యకర్తల పాత్ర, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.

## స్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**యాదగిరిగుట్ట టెంపుల్ జూలై 17 (జనంసాక్షి)**

కేసీఆర్ చొరవ తో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం అత్యద్భుతంగా పునర్నిర్మాణం జరిగిందన్నారు మాజీమంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ని దర్శించుకున్న తలసాని శ్రీనివాస్ యాదవ్. ఆయనకు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు ఆలయ అధికారులు. వేదమండపంలో వేదశీర్వచనం చేశారు వేదపండితులు. స్వామి వారి లడ్డు ప్రసాదం అందజేశారు ఆలయ అధికారులు. స్వామివారి దర్శనానంతరం మీడియాతో మాట్లాడుతూ దేశవిదేశాల నుండి వచ్చే భక్తులు స్వామి వారిని దర్శించుకోవడం సంతోషదాయకమన్నారు. ఎవరుకూడా ఊహించని రీతిలో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం అభివృద్ధి చెందిందన్నారు. కేసీఆర్ కు ఉన్న పట్టుదల దైవత్వం దేవుడి మీద ఉన్న గౌరవం తో ఆలయం అన్ని విధాలుగా అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎలినో ప్రభావం తో రాష్ట్ర వ్యాప్తంగా కూడా వర్షాలు లేక రైతాంగ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో బ్రహ్మాండంగా వర్షాలు కురుసి ప్రజల ఇబ్బందులు తొలగాలని లక్ష్మీ నరసింహుడిని కోరుకున్న అన్నారు..



**సూర్యాపేట (జనంసాక్షి):**

సూర్యాపేట పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి,ఇంజనీరింగ్, పారిశుద్ధ్య విభాగంలో ఖాళీ పోస్టుల భర్తీ, త్రాగునీటి సరఫరా మెరుగుదల, యూజీడీ పనుల అనంతరం రోడ్ల పునరుద్ధరణతో పాటు లింగమంతుల స్వామి గుట్ట చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది కోరారు.సూర్యాపేట పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలనే విజ్ఞప్తితో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర పురపాలక పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్ అండ్ డైరెక్టర్ టీకే.శ్రీదేవిని కలిసి వినతిపత్రం సమర్పించారు.పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు వివిధ గ్రాంట్ల ద్వారా ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరారు.మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగంలో ఖాళీగా టెక్నికల్ పర్సన్ అసిస్టెంట్ ఇంజనీర్, పారిశుద్ధ్య విభాగంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రభావం పడుతుందని వివరించారు. ఈ పోస్టులనుభర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.పట్టణంలో తాగునీటి సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు అదనపు పైప్‌లైన్ల ఏర్పాటు కోసం నిధులు అవసరమని, ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. తెలంగాణలో రెండో అతిపెద్ద జాతరగా పేరుగాంచిన లింగమంతుల స్వామి గుట్ట సమీపంలోని చెరువును సుందరీకరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే పట్టణానికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని సూచించారు. పట్టణంలో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల కారణంగా తవ్విన రోడ్లను ఇప్పటికీ పూర్తిస్థాయిలో పునరుద్ధరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని వివరించారు.దీనిపై స్పందించిన



ఆమె సంబంధిత అధికారులతో పాటు కాంట్రాక్టర్‌తో నేరుగా ఫోన్‌లో మాట్లాడి, రోడ్ల పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందనే ఆశాభావాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది వ్యక్తం చేశారు. సూర్యాపేట అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షిస్తూ, పట్టణ సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.





## మైనర్ల డ్రైవింగ్‌పై సూర్యాపేట పోలీసుల ప్రత్యేక తనిఖీలు

**సూర్యాపేట (జనంసాక్షి):**

సూర్యాపేట పట్టణ పోలీస్ పరిధిలోని 60 ఫీట్ రోడ్డులో శుక్రవారం పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. పట్టణ ఎస్ఐ రత్నం ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రత్నం మాట్లాడుతూ పట్టణంలో మైనర్లు బైక్‌లు, ఇతర వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లకు, వారి తల్లిదండ్రులకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు.డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని అన్నారు.మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం భారీ జరిమానాలు, చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. పిల్లల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణకు, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా ఆండాళ్ అమ్మవారికి ఉంజల్ సేవ

**యాదగిరిగుట్ట టెంపుల్ జూలై 17 (జనంసాక్షి)**



తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ఆండాళ్ అమ్మవారికి ఉంజల్ సేవను కన్నుల పండుగగా నిర్వహించారు ఆలయ అర్చకులు. ఆండాళ్ అమ్మవారిని ఆలయ తిరు మాడ వీధుల్లో సేవపై ఊరేగించారు. ఆండాళ్ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేపట్టారు. ప్రధానాలయం లోని అద్దాల మండపంలో ఉయ్యాల పై అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో అలంకరించి ఆరాధించారు. హారతి నివేదించారు అర్చకులు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు వేద మంత్రాల నడుమ ఉంజల్ సేవ నిర్వహించి ఆండాళ్ అమ్మవారికి నివేదన సమర్పించారు. ఆండాళ్ అమ్మవారి సేవలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.



## గ్రామాభివృద్ధికి పంచాయతీలే కేంద్రబిందువు

**యాదాద్రి భువనగిరి జిల్లానూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.**

**యాదగిరిగుట్ట జూలై 17 (జనంసాక్షి)**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం పంచాయతీ భవనాన్ని పరిశీలించిన ఆయన, గ్రామాభివృద్ధికి గ్రామ పంచాయతీలు కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పంచాయతీ కార్యాలయాలు సమర్థవంతంగా పనిచేయాలని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉందని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్‌ను పంచాయతీ కార్యాలయంలోని సర్పంచ్ కుర్చీలో స్వయంగా కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## హాలియాలో మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో ముగ్గురిపై కేసు నమోదు.. దర్యాప్తు ముమ్మరం

**హాలియా, జూలై 17 జనంసాక్షి:**

హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి ఘటనకు సంబంధించి ముగ్గురు నిందితులపై పోలీసులు కేసు నమోదు చేశారు.బాధిత బాలిక ఫిర్యాదు, వైద్య పరీక్షల నివేదికలు, ప్రాథమిక దర్యాప్తులో లభించిన ఆధారాల ఆధారంగా ఆదిమల్ల అజయ్, బందారు అఖిల్, పేర్ల రవణమ్మలపై బాలల సంరక్షణ చట్టం, అత్యాచారానికి సంబంధించిన నిబంధనలు, ఇతర వర్తించే చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.బాధిత బాలికకు నల్గొండలోని భరోసా కేంద్రం ద్వారా వైద్య, మానసిక, న్యాయ పరమైన సహాయం అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసులో శాస్త్రీయ ఆధారాలను సేకరిస్తూ, దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

# బావిలో పడి వ్యక్తి మృతి

### పెద్దవురా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

### గేమ్యా నాయక్ తండా శివారులో విషాదం..

### దర్యాప్తు చేస్తున్న పోలీసులు





**పెద్దవూర జూలై 17 (జనంసాక్షి)** పీఏ పల్లి మండలం గుమ్మడం గ్రామానికి చెందిన మంద వెంకటయ్య (మృతుడు) అనే వ్యక్తి బావిలో పడి మృతి చెందిన విషాద సంఘటన శుక్రవారం వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం... మంద వెంకటయ్య గత కొంతకాలంగా పెద్ద గుమ్మడం మరియు గేమ్యా నాయక్ తండా పరిధిలో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అక్కడి గ్రామపంచాయతీ కార్యాలయంలోనే రాత్రి వేళల్లో నిద్రిస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో శుక్రవారం (తేదీ 17.07.2026) ఉదయం 6:00 గంటల సమయంలో గేమ్యా నాయక్ తండాకు చెందిన వడత్య పాప అనే వ్యక్తి బహిర్భూమి కోసం తండా శివారులోని రామావత్ మంగ్త అనే రైతుకు చెందిన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లాడు. అక్కడ ఉన్న బావిలో వెంకటయ్య శవమై తేలి ఉండడాన్ని గమనించాడు. దీనిపై వడత్య పాప వెంటనే స్థానిక గ్రామస్తులకు సమాచారం అందించాడు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న మృతుడి కుమారుడు మంద శంకర్ తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నాడు. స్థానికుల సహాయంతో శవాన్ని బయటకు తీయించి, పోస్టుమార్టం నిమిత్తం నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడు మంద శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దవురా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ జె. గోపాల్ రావు గారు ఒక ప్రకటనలో తెలిపారు.




## పీఎం విశ్వకర్మ పథక లబ్దిదారులకు అవగాహన సదస్సు

**సూర్యాపేట (జనంసాక్షి):** ప్రధానమంత్రి విశ్వకర్మ పథక లబ్దిదారులకు ఒక రోజు మార్కెటింగ్ అవగాహన కార్యక్రమంను శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఎంఎస్ఎంఈ డీఎఫ్ఓ, హైదరాబాద్ సమన్వయంతో మార్కెటింగ్ అండ్ బ్రాండింగ్ వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ,ఫైనాన్షియల్ లిటరసీ, ఈ కామర్స్, ఎంటర్‌ప్రెన్యూర్షిప్ డెవలప్‌మెంట్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ డీఎఫ్ఓ హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ నవీన్ కుమార్, డిఐసి జీఎం భారతి, ఈడీసీ మేనేజర్ నరేష్, అసిస్టెంట్ మేనేజర్ రాజు, ప్రసాద్, ఆర్బీఓ ఎస్బిఐ మేనేజర్ ప్రవీణ్ ,డొమైన్ నిపుణులు యశ్వంత్, వీరేందర్, భాగ్యరెడ్డి, మార్కెటింగ్ నిపుణులు పుష్యమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## యువ సంగ్రామ సభను విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్వి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివప్రసాద్ యాదవ్



**రామన్నపేట, జూలై 17 (జనంసాక్షి):** యువ సంగ్రామ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్వీ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివప్రసాద్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో యూత్ డిక్లరేషన్ పేరుతో నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పటికి, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనది అని విమర్శించారు. ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, యువత ఆశలను వమ్ము చేసింది అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, వాటి అమలు కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకరావాలనే లక్ష్యం తో బి ఆర్ యస్ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 18 వ తేదీన సరూర్ నగర్ వేదిక గా నిరుద్యోగ సంగ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు, నిరుద్యోగ యువత భవిష్యత్తు విద్యార్థుల హక్కులు, ఉద్యోగ నియమాకాల వేగవంతం, పెండింగ్ ఫీజు రియాంబర్మెంట్, నోటిఫికేషన్ లు విడుదల వంటి అంశాల పై ఈ సభలో ద్వారా ప్రభుత్వానికి గట్టి సందేశం ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువత విద్యార్థులు బి ఆర్ యస్ శ్రేణులు యువజన నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలనీ అయన పిలుపునిచ్చారు. నిరుద్యోగులకు విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, ఎన్నికలసమయంలో ప్రకటించిన యూత్ డిక్లరేషన్ లోని ప్రతి అంశాన్ని ప్రభుత్వం నెరవేర్చలని డిమాండ్ చేసారు. యువత భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని నిర్వహిస్తున్న ఈ నిరసన సభకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలి వచ్చి తమ హక్కుల సాధన కోసం గొంతు కలపాలని కోరారు.

## భూముల రీ సర్వే కై రైతులు సహకరించాలి



**కనగల్లు, జులై 17 (జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూముల రీ సర్వే కై అధికారులకు రైతులు సహకరించాలని తహసిల్దార్ బి పద్మ కోరారు. భూముల రీ సర్వేలో భాగంగా మండలంలోని జంగమయ్య గూడెం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయగా శుక్రవారం మండల సర్వేయర్ తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొని రైతులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పద్మ మాట్లాడుతూ అధికారులకు రైతులు సహకరిస్తేనే సర్వే పారదర్శకంగా కొనసాగుతుందని గుర్తు చేశారు. రీ సర్వే అయినా భూముల వివరాలు పకడిబందీగా నమోదు చేయబడతాయని భవిష్యత్తులో భూములకు సంబంధించిన సర్వే సమస్యలు తగ్గుముఖం పడతాయని తహసిల్దార్ పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఆర్టిఏ జిల్లా సభ్యుడు కె రాజారెడ్డి, స్థానిక సర్పంచ్ నల్లబోతు రాజేశ్వరి రాములు, మండల పార్టీ అధ్యక్షులు జి అనుప్ రెడ్డిఅదనపుఆర్ ఐ మర్రి యాదగిరి, జూనియర్ అసిస్టెంట్ లతీఫ్, బాబా సాహెబ్ గూడెం, చెట్ల చెన్నారం సర్పంచులు గోగు గోవర్ధన్ రెడ్డి, రావుల మల్లేష్, మాజీ సర్పంచులు గోలి నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లాకిసాన సెల్ కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి, బోగారి రాంబాబు, ఆదిమల్ల సైదులు, రెవిన్యూ సిబ్బంది గ్రామ రైతులుపాల్గొన్నారు.



## రీ సర్వే భూముల ప్రక్రియను పరిశీలించిన స్పెషల్ అదనపు కలెక్టర్ లు రవితేజ, అనూష

### సర్ (ఎస్ఐర్ ) ప్రక్రియను పూర్తిచేసిన బిఎల్ఓ లకు సన్మానం

**నూతనకల్ జూలై17( జనంసాక్షి)** ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ లు రవితేజ మరియు అనూష మండలంలో రీ సర్వే ప్రక్రియను పరిశీలించినారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సరిహద్దు సర్వే ఏ విధంగా చేస్తున్నారు అనే వివరాలను సర్వే, రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వము చేపట్టిన రీ సర్వే ప్రక్రియ రైతులకు ఎంతగానో మేలు చేస్తుందని తెలియజేస్తూ సర్వే తదుపరి భూములపై ఉన్న అన్ని వివాదములు పరిష్కారం అవుతాయని అక్కడ ఉన్న రైతులకు తెలిపినారు. తదుపరి తహసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్(ఎస్ఐర్) ను 100% ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తి చేసిన ఎర్ర పహాడ్, పెదనేమిల, తాళ్ల సింగారం బిఎల్ఓ లందరితో మాట్లాడి వారందరికీ శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు తొందరగా 100% ప్రక్రియ ఎలా పూర్తి చేసినారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిచేసిన బిఎల్ఓ లను అదనపు కలెక్టర్లచే శాలువాలతో సన్మానించడం జరిగింది మిగతా బిఎల్వోలు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చెయ్యాలని వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిటి వంశీకృష్ణ, రెవిన్యూ సిబ్బంది, బిఎల్వో లు తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటలు వద్దు

### -వర్షాదారిత పంటలే ముద్దు

**కనగల్లు, జూలై 17 (జనం సాక్షి)** ఎల్నినో ప్రభావంతో బోర్లు, బావులు లోనీటి ఎద్దడి ఏర్పడడమే కాకుండా, ప్రాజెక్టులలో విద్యుత్ ఉత్పత్తికి సరైన నీరు లేక కరెంటు కొరత వచ్చే ప్రమాదం ఉందని ఈ విషయాలను గమనించి రైతులు వరి పంటలు తగ్గించి వర్షాధారిత పంటలైన పత్తి, కందులు, మొక్కజొన్న , మినుములు, పెసర్లు వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి అమరేందర్ గౌడ్ సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ సూచనల మేరకు కనగల్ గ్రామంలో రైతులకు ఎల్నినో గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కనగల్ ఏఈఓ ఎం మురళీధర్, డిప శ్రవణ్, రమ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### పానుగంటి మల్లయ్య గురుస్వామి చిత్రపటానికి నివాళులు అర్పించిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



**హాలియా జూలై 18 జనంసాక్షి** ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన గురుస్వామి పానుగంటి మల్లయ్య చిత్రపటానికి శుక్రవారం నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైయవీర్ రెడ్డి నివాళులర్పించి. ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డి అణువుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీని సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి



**పెద్దవూర జులై 17 (జనంసాక్షి)** నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి సుసీందర్ రావు గురువారం పెద్దవూర కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల గణితం, తెలుగు, ఇంగ్లీష్, హిందీ ప్రాథమిక సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో విద్యార్థులకు బలమైన బేసిక్స్ నేర్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిర్ణీత సమయానికి విద్యార్థినులు తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో దోషరహితంగా చదవగలిగే స్థాయికి తీసుకురావాలని, ముఖ్యంగా ఇంగ్లీష్, హిందీ పత్రికలను సైతం చదవగలిగే నైపుణ్యం కల్పించాలని ఆదేశించారు. మళ్లీ వచ్చే సమయానికి ప్రతి విద్యార్థిని ఆశించిన స్థాయిలో ప్రగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**సంస్థాన్ నారాయణపురం. జులై 17 (జనం సాక్షి):** సంస్థాన్ నారాయణపురం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో కోడూరు మారమ్మ అనారోగ్యానికి గురికాగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 56 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కావడం జరిగింది. ఆ చెక్కును కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాచకొండ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ అనేది వరం లాంటిదని, అదేవిధంగా నిరుపేదలకు ఎంతో సహాయపడుతుందని, అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి సి జిల్లా కార్యదర్శి రాచకొండ లింగస్వామి ,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాలగోని మల్లేష్ ,మాజీ పీఎస్సీ డైరెక్టర్ బాలగోని పద్మయ్య,ఎడ్ల చంద్రయ్య, గుదే నరసింహ, కోడూరు నరసింహ, పంగరెక్క యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

○ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య

○ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు





రామన్నపేట, జూలై 17(జనంసాక్షి): విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి విద్యనభ్యసించి తమ తల్లిదండ్రులకు తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య అన్నారు. రామన్నపేట మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య, ఏజిపి సుక్క శ్రావణ్ లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు చట్టాల మీద అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు తప్పని సరిగా విద్యాహక్కు చట్టం, బాల కార్మిక చట్టాలు, లేబర్ చట్టాలు, మాదక ద్రవ్యాలు, మన చుట్టుపక్కల మన దృష్టికి వచ్చే బాల్య వివాహాలు, ఫోక్సో చట్టాలు, తదితర విషయాలపై అందరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఎవరు కూడా చెడు వ్యసనాలకు అలవాటు పడవద్దని సూచించారు. ప్రతి పాఠశాలలో చట్టాలకి సంబంధించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని అందులో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని అన్నారు. విద్యార్థులకి ఎలాంటి అసౌకర్యాలు, సమస్యలు వచ్చిన స్థానిక పోలీస్ స్టేషన్ లో గాని, మండల న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి గానీ తీసుకువచ్చి పరిష్కారం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేందర్ రెడ్డి, లీగల్ సర్వీసెస్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, అధ్యాపకులు శేషా చారి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎండి జరీనా, ఎన్.విజయ, కె.శ్రీలక్ష్మి, బి. నాగమణి, ఎండి.అజీజ్, ఎండి.రహిమున్నీసా, ఓఎస్ లు ఆర్.రవి, చక్రపాణి, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ-సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

**మాడ్గులపల్లి మండలం గండ్రవాణిగూడెంలో పైలెట్ ప్రాజెక్ట్ భూముల రీ-సర్వే అవగాహన గ్రామ సభ:ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



మాడ్గులపల్లి, జూలై 17 (జనంసాక్షి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు మిర్యాలగూడ నియోజకవర్గం, మాడ్గులపల్లి మండలంలోని గండ్రవాణిగూడెం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్గా ఎంపిక చేసి, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం భూముల రీ-సర్వేపై ప్రత్యేక అవగాహన గ్రామ సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో పాటు తాసిల్దార్ సరోజ పావని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో తెలంగాణ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు ఈ విప్లవాత్మక కార్యక్రమం ద్వారా భూముల సరిహద్దులు స్పష్టంగా నిర్ణయించబడతాయని, అలాగే రికార్డులు పూర్తిగా ఆధునీకరించబడి భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు రైతులు, భూ యజమానులు రీ-సర్వే ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరించాలని, అధికారులు గ్రామాలకు వచ్చినప్పుడు అవసరమైన పత్రాలను అందించి ఖచ్చితమైన వివరాలను నమోదు చేయించుకోవాలని కోరారు ప్రజల భూ హక్కులను పరిరక్షించడం, భవిష్యత్ తరాలకు వివాదరహిత భూ రికార్డులను అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు అనంతరం తాసిల్దార్ సరోజ పావని మాట్లాడుతూ రీ-సర్వే నిర్వహణ విధానం, అందులో ఉపయోగించే అత్యాధునిక సాంకేతిక ప్రక్రియ, ప్రజలు పాటించాల్సిన సూచనలను గ్రామస్తులకు వివరంగా తెలియజేశారు భూములకు సంబంధించి రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే స్థానిక రెవెన్యూ (అధికారులను) సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చుని సూచించారు ఈ అవగాహన సభలో మాడ్గులపల్లి డిప్యూటీ తాసిల్దార్ కత్తుల సైదులు,స్థానిక సర్పంచ్ బొబ్బిలి కావ్య శ్రీను,వివిధ విభాగాల రెవెన్యూ అధికారులు సత్యనారాయణ, శ్యామ్, శీను, ప్రశాంత్, భూ యజమానులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## మీల్స్ ఆన్ వీల్స్' కార్యక్రమానికి వందనపు రాంబాబు ఆర్థిక సాయం



గుర్రంపోడు, జూలై 17 (జనంసాక్షి): సమాజంలో ఆకలితో అలమటించే వేలాది మంది పేదలు, రోగులు, వారి సహాయకులకు ఉచిత అల్పాహారం అందించడమే ప్రధాన లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆర్యవైశ్య సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు వందనపు రాంబాబు అన్నారు. గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మీల్స్ ఆన్ వీల్స్" అన్నదాన కార్యక్రమానికి ఆయన తన దాతృత్వాన్ని చాటుకుంటూ భారీ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వందనపు రాంబాబు మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నల్లగొండలో ప్రతిరోజూ వందలాది మంది నిరుపేదలకు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండే రోగుల సహాయకులకు ఉచితంగా నాణ్యమైన అల్పాహారం, భోజనం అందించడం గొప్ప విషయమన్నారు. తన జన్మదినం నాడు ఇలాంటి నిరంతర అన్నదాన మహాయజ్ఞానికి సహాయం అందించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, మనస్సుకు ఎంతో తృప్తిని ఇచ్చిందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా పేద ప్రజల ఆకలి తీర్చడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నిర్వాహకులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, మరియు స్థానిక ముఖ్య నాయకులు పాల్గొని వందనపు రాంబాబుకు శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మర్రిగూడ మండలంలో భూ పునఃసర్వేకు శ్రీకారం

**భట్లపల్లి గ్రామంలో అవగాహన గ్రామసభ నిర్వహణ ?**

**ప్రజల సహకారంతోనే విజయవంతం: తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్**



మర్రిగూడ, జూలై 17 (జనంసాక్షి) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ పునఃసర్వే (రీసర్వే) కార్యక్రమం మర్రిగూడ మండలంలోని భట్లపల్లి గ్రామంలో శుక్రవారం అవగాహన గ్రామ సభ నిర్వహించారు. భూ రికార్డులను ఆధునీకరించడం, భూముల సరిహద్దులను శాస్త్రీయంగా నిర్ధారించడం, డిజిటల్ భూ పటాలను రూపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ పునఃసర్వే చేపడుతోందని తెలిపారు. గ్రామాల్లో ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, భూ యజమానుల సమక్షంలో సరిహద్దులను నిర్ధారించి, ఖచ్చితమైన భూ రికార్డులను రూపొందిస్తా మని చెప్పారు. గ్రామసభలో భూ పునఃసర్వే ప్రక్రియ, గ్రౌండ్ ట్రూతింగ్, గ్రామ సరిహద్దుల నిర్ధారణ, ల్యాండ్ పార్సెల్ మ్యాప్ తయారీ, యూఎల్పీఐఎన్ కేటాయింపు, భూధార్ కార్డుల జారీ వంటి అంశాలపై గ్రామస్థులకు అధికారులు సవివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మర్రిగూడ పిఏసిఎస్ చైర్మన్ పందుల యాదయ్య, ఆర్ఐలు పాండురంగారెడ్డి, జుహురుద్దీన్ , సర్వేర్ సప్న, సర్పంచులు శిలువేరు బిక్షం లఫంగి నరసింహా , రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణతో ఆర్థికంగా ఎదగాలి



సూర్యాపేట (జనంసాక్షి): సూర్యాపేట మండలంలోని బాలెంల గ్రామంలో మదర్ ఇండియా సేవా సంస్థ ఆధ్వర్యంలో 150 మంది మహిళలు కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తన సొంత ఖర్చులతో రూ.90 వేల చెక్కును మదర్ ఇండియా నిర్వాహకులు బొజ్జ సంధ్యారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి నివాసం జరిగిన కార్యక్రమంలో 108 మంది మహిళలకు కుట్టు శిక్షణ సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల నుండి స్ప్రెడ్ ఇండియా ద్వారా సూర్యాపేట నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గం లోని అనేక గ్రామాలలో వాటర్ ప్లాంట్ల నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు,టాయిలెట్స్ నిర్మాణం, బెంచీలు కంప్యూటర్ ల్యాబ్ లు, సైన్స్ ల్యాబ్ లనిర్మాణం కోసం తమవంతు సహాయం చేస్తున్నామని చెప్పారు. సూర్యాపేట మున్సిపాలిటీలోని వార్డులలో కుట్టు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి పది వేల మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణను అందించి,స్వయం ఉపాధిని అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, కౌన్సిలర్లు నామ అరుణ, కోడి శిరీష,బైరబోయిన శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్,పిల్లల రమేష్ నాయుడు,పాలగాని కృష్ణ, వల్దాసు దేవేందర్, ధర్మా నాయక్, తండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మీది తండాను సందర్శించిన జడ్పీ సీఈవో శోభారాణి

**బీబీనగర్ (జనంసాక్షి):**
బీబీనగర్ మండలం మీది తండా గ్రామపంచాయతీని జడ్పీ సీఈవో శోభ రాణి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలించి సర్పంచ్, పంచాయతి కార్యదర్శిలకు గ్రామంలో చేపట్టే కార్యక్రమాలు పాలనా విధానాలపై సూచనలు చేశారు. అనంతరం తండాలోని అంగన్వాడి కేంద్రంను పరిశీలించి చిన్నారులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, పోషకాహార పదార్థాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ డ్రైనేజీలను నర్సరీ, వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ హరి శివకుమార్, సర్పంచ్ సురేష్, పంచాయతీ కార్యదర్శి స్వప్న పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితకు పాలాభిషేకం

### తెలంగాణ మాధవక్క మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్



**మునుగోడు జూలై 17 (జనం సాక్షి):**
తెలంగాణ రక్షణ సేన పార్టీ నుంచి అధినేత్రి కల్వకుంట్ల కవిత 23 నియోజకవర్గాలకు గాను ఇంచార్జ్ బాధ్యతలకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ గా తెలంగాణ మాధవక్కను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అదేవిధంగా తదనంతరం తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత చిత్రపటానికి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా పూర్తి బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ మాధవక్క ఘనంగా పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా తెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్ర నాయకులు మేడి నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ తెలంగాణ మాధవక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నా పట్ల విశ్వాసంతో ఇంత గొప్ప పదవి బాధ్యతలు అప్పగించిన అధినేత్రి కల్వకుంట్ల కవితకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ జీవితకాలం రుణపడి ఉంటానని హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని రానున్న అసెంబ్లీ ఎన్నికలలో , సాధారణ ఎన్నికలలో తమ వంతుగా పార్టీ కోసం నియోజకవర్గ ప్రజల కోసం కృషి చేస్తూ తెలంగాణ రక్షణ సేన పార్టీ యొక్క జెండాను ఎగురవేసి తీరుతానని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆలేరు నియోజకవర్గం నాయకులు కందాడి మణిపాల్ రెడ్డి, మునుగోడు నాయకులు బొజ్జ లక్ష్మి, పందుల జయసుధ, సునీతమ్మ, అంజలి, నర్సింగరాజు, వెంకటేష్, ప్రశాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు



## భూముల రీ-సర్వే కార్యక్రమంపై తిరుమలగిరి గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు

### హాజరైన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మందాల పవన్ కుమార్,దేవరకొండ ఆర్డిఓ పద్మప్రియ

**పి.ఏ.పల్లి,జూలై 17 (జనంసాక్షి):**
పి.ఏ.పల్లి మండలం తిరుమలగిరి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూముల రి - సర్వే కార్యక్రమం పై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మందల పవన్ కుమార్ మాట్లాడుతూ భూముల హద్దులు కచ్చితంగా నిర్ధారించబడతాయని,భూ వివాదాలు కూడా తగ్గుముఖం పడతాయని వారు అన్నారు.రైతులు, భూ యజమానులు భూములకు సంబంధించిన పాత పాస్ పుస్తకాలు,ఇతర అవసరాల పత్రాలను రైతులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పి.ఏ.పల్లి తహసీల్దార్ జయశ్రీ,పి.ఏ. పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నెర్మటి సతీష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మద్దిమడుగు రామస్వామి,తిరుమలగిరి గ్రామ సర్పంచ్ కృష్ణవేణి ఆంజనేయులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పి.ఏ.పల్లి,గుడిపల్లి మండలాల్లో నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలి

### దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**పి.ఏ.పల్లి,జూలై 17(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి,గుడిపల్లి మండలాల్లో నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలి అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం పి.ఏ.పల్లి మండలం అంగడిపేట స్టేజీ వద్ద బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి మండలాలైన పి.ఏ.పల్లి, గుడిపల్లిలో విద్యుత్ కోతలు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం రైతులు వరి నాట్లు వేస్తున్న కీలక సమయంలో తరచూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం వల్ల వ్యవసాయ పనులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని పేర్కొన్నారు.అలాగే తాగునీటి అవసరాలు కూడా దెబ్బతింటున్నాయని అన్నారు.రైతుల సాగు,ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను ఆయన కోరారు.ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి విద్యుత్ కోతలను వెంటనే నిలిపివేయాలని,లేనిపక్షంలో ఉమ్మడి మండలాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్లను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముట్టడించే కార్యక్రమాన్ని చేపడతామని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ హెచ్చరించారు.ఈ సమావేశంలో సర్పంచులు రాజశేఖర్ రెడ్డి,శ్రీను, అశ్విని రాజేందర్ రెడ్డి,కిషన్ నాయక్, నాగేష్, బాబు నాయక్,నాయకులు నర్సింహా,కృష్ణా రెడ్డి, యాదగిరి, పరమేష్, సైదులు,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



భూ సర్వే సదస్సులో పాల్గొన్న పీఏసీఎస్ చైర్మన్ శ్యామ్ గౌడ్

**బీబీనగర్ (జనంసాక్షి):**
బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన భూ భారతి - భూ సర్వే అవగాహన సదస్సు కార్యక్రమంలో బీబీనగర్ పీఏసీఎస్ చైర్మన్ పొట్టోల శ్యామ్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూభారతి భూ సర్వే ను ప్రవేశ పెట్టారని అన్నారు. భూ సర్వే ద్వారా రైతుల భూముల హద్దురాలను నిర్ణయించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి- భూ సర్వే పై రైతులు అవగాహన పెంచుకోవాలని, రెవిన్యూ అధికారులకు సహకరించి భూ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సదస్సులో తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి , గ్రామ సర్పంచ్ నవ్వ శృతి అరవింద్, ఉపసర్పంచ్ మంచాల ప్రభాకర్ , మాజీ సర్పంచ్ మంచాల రవి కుమార్, నాయకులు ఆల్వ సత్తి రెడ్డి, మంచాల కుమార్, నోముల రామ్ రెడ్డి, పంజాల సత్యనారాయణ, తాళ్ల వెంకటేష్ పాల్గొన్నారు.



## సంగారంలో వైభవంగా 'భూముల రీ-సర్వే' అవగాహన సదస్సు పెద్ద సంఖ్యలో హాజరైన రైతులు

**పెద్దవూర,జూలై 17 (జనంసాక్షి)**
భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే ప్రక్రియపై రైతులకు పూర్తి అవగాహన కల్పించేందుకు పెద్దవూర మండలం సంగారం గ్రామంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ బి. ఖాసీం మండల రెవెన్యూ సిబ్బందితో కలిసి రైతులకు, గ్రామ ప్రజలకు రీ-సర్వే విధానం, దానివల్ల కలిగే ప్రయోజనాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. భూముల రీ-సర్వే ద్వారా సరిహద్దు తగాదాలకు చెక్ పడుతుందని, ప్రతి రైతుకు తమ భూమిపై స్పష్టమైన హక్కులు లభిస్తాయని తెలిపారు. రైతులందరూ సర్వే సిబ్బందికి సహకరించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**ముఖ్య అతిథులు - ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం**

గ్రామ పంచాయతీ ప్రాంగణంలో జరిగిన ఈ సదస్సులో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో:స్థానిక గిర్దావర్ (ఖీఎ) ఎండి. హబీబ్‌సర్వేయర్: రాముజీపీఓ (మండల పంచాయతీ అధికారి) స్థానిక సర్పంచ్: ఈసం రమేష్ ఉపసర్పంచ్: ఇంద్రకంటి సైదులు వీరితో పాటు గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు మరియు గ్రామానికి చెందిన రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేశారు. భూ రికార్డుల ఆధునీకరణపై ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్య పట్ల స్థానిక రైతాంగం హర్షం వ్యక్తం చేసింది.

## ఈ నెల19 న తుంగతుర్తి సంత వేలం పాట

**తుంగతుర్తి జులై 17(జనంసాక్షి)**
ఈనెల 19 న తుంగతుర్తి సంత వేలంపాట ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా అన్నారు, శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే సంతకు పాల్గొనేవారు లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని కోరారు, ఆసక్తి గల వారు 500 రూపాయలు దరఖాస్తు ఫారం చెల్లించి పాల్గొనాలని కోరారు, వేలంలో పాల్గొనే వారు గ్రామపంచాయతీకి ఎలాంటి బకాయిలు ఉండరాదని అన్నారు, వేలంలో వేలం పాట పొందినవారు పాడిన పాట లో సగం అమౌంట్ చెల్లించాలన్నారు, వేలం పాటకు ముఖ్యఅతిథిగా ఎంపీడీవో పాల్గొన్నట్లు తెలిపారు

## ఘనంగా ప్రథమ భూదాత వేదిరే రామచంద్రారెడ్డి 120వ జయంతి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, జూలై 17 (జనంసాక్షి):**
పట్టణ కేంద్రంలో వేదిరే రామచంద్రారెడ్డి సేవా సమితి జనరల్ సెక్రటరీ కరగల్ల కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రథమ భూదాత శ్రీ వేదిరే రామచంద్రారెడ్డి 120వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక చౌటుప్పల్ చౌరస్తాలోని వేదిరే రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా సర్వోదయ సేవా సంఘ్ జాతీయ అధ్యక్షుడు, వేదిరే రామచంద్రారెడ్డి మనవడు వేదిరే అరవింద్ రెడ్డి, సర్వోదయ మండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తోలుపునూరి కృష్ణ హాజరై భూదాన్ ఉద్యమ విశిష్టతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూదాన్ పోచంపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు గునిగంటి మల్లేష్, శాలివాహన సంఘం నాయకులు వంగూరి రాజు, మోటే రాజు, కొమ్ము లక్ష్మణ్, నల్ల నాగేశ్వర్, కుక్క మారయ్య, పెద్దల నరసింహ, ఎడ్ల లింగస్వామి, కరగల్ల రాములు, నల్ల చిన్నమల్లయ్య, పోతగల బాలరాజు, పొదగళ్ల యాదగిరి, నోముల వెంకటేష్, నేత చేరాల మహేష్, పోతగల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన

## తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు వేయాలి



**చింతపల్లి, జూలై 17(జనంసాక్షి)** వరి తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు వేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్,అన్నారు.చింతపల్లి మండలంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, దేవరకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీలక్ష్మి మండలంలోని పంట పొలాలను సందర్శించి, దేన్య తండాలో వరి నారు మడులను పరిశీలించారు.రైతులతో మాట్లాడిన అధికారులు ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల ప్రభావం వల్ల భూగర్భ జలాల లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో వరి సాగుపై పునరాలోచన చేయాలని సూచించారు. 2025 జూన్ చివరి నాటికి 8.68 మీటర్ల లోతులో ఉన్న భూగర్భ జలాలు, 2026 జూన్ చివరి నాటికి 7.62 మీటర్లకు పడిపోయాయని తెలిపారు. ఈ పరిస్థితి మరో రెండు నెలలు కొనసాగితే వరి సాగుకు అవసరమైన నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు.విద్యుత్ ఉత్పత్తి కూడా తగ్గే అవకాశం ఉన్నందున బోరు మోటార్ల ద్వారా వరి సాగు చేయాలనుకునే రైతులు సాగు విస్తీర్ణాన్ని 25 శాతానికి పరిమితం చేసి, మిగిలిన 75 శాతం భూమిలో ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు.వరి పంటకు ప్రత్యామ్నాయంగా కంది, జొన్న, సజ్జ, రాగి, కొర్ర వంటి చిరుధాన్యాలు, నువ్వులు, ఆముదం, పొద్దుతిరుగుడు వంటి నూనెగింజల పంటలు, అలాగే కూరగాయల సాగు చేపట్టాలని అధికారులు రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు), సర్పంచ్ రమావత్ కొండల్, ఉల్వాల స్వప్న శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**-పి.ఏ.పల్లి మండలంలోని పలు పాఠశాలలను తనిఖీ చేసిన డీఈఓ సుశీందర్ రావు**

**-మోడల్ స్కూల్,కేజీబీవీ హాస్టల్స్ పరిశీలన మరియు విద్యార్థులతో ముఖాముఖి**

**-విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి:డీఈఓ సుశీందర్ రావు ఆదేశం**



**పి.ఏ.పల్లి,జూలై 17(జనంసాక్షి):** నల్గొండ జిల్లా విద్యాశాఖాధికారి సుశీందర్ రావు శుక్రవారం పి.ఏ.పల్లి మండలంలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థలను ఆకస్మికంగా సందర్శించి విద్యా ప్రమాణాలు,విద్యార్థుల సంక్షేమం,మౌలిక వసతులపై సమగ్రంగా పరిశీలించారు.మొదటగా దుగ్యాల మోడల్ స్కూల్ మరియు మోడల్ స్కూల్ వసతి గృహాలను సందర్శించిన ఆయన విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, వసతి,పరిశుభ్రత,మౌలిక వసతులను పరిశీలించారు.హాస్టల్ నిర్వహణను మరింత మెరుగుపరుస్తూ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల (కేజీబీవీ) ను సందర్శించి విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడారు.వారి సమస్యలు,అవసరాలను తెలుసుకొని,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు.తదుపరి పాఠశాలలోని వంటగది మరియు మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు.విద్యార్థులకు ప్రతిరోజూ పరిశుభ్రమైన,నాణ్యమైన, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలని, ఆహార తయారీలో పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని వంట సిబ్బందికి, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి దన్నె రాజు,పి.ఏ.పల్లి సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటయ్య,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఉమాదేవి,గ్రామ కార్యదర్శి అక్షిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ నినో ప్రభావంపై వ్యవసాయ విస్తరణ

**అధికారి భూతరాజు నాగార్జున అవగాహన**

**వరి సాగు తగ్గించి, ప్రత్యామ్నాయ పంటలు వేయాలి..**

**రాష్ట్ర ప్రభుత్వ ఎల్ నినో కంటింజెన్సీ ప్లాన్?2026 అమలు..**

**చండూరు, జూలై 17 (జనంసాక్షి)** ఎల్ నినో ప్రభావం కారణంగా ప్రస్తుత వానాకాలంలో వర్షపాతం సాధారణం కంటే తగ్గే అవకాశం ఉందని, ఈ పరిస్థితుల్లో రైతులు అప్రమత్తంగా ఉండి ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని వ్యవసాయ విస్తరణ అధికారి భూతరాజు నాగార్జున పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున మండలంలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో రైతులకు ఎల్ నినో ప్రభావం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర వ్యవసాయ శాఖ, వాతావరణ శాఖల హెచ్చరికల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగా 'రాష్ట్రస్థాయి ఎల్‌నినో కంటింజెన్సీ ప్లాన్-2026 ను రూపొందించి అమలు చేస్తోందని తెలిపారు.రానున్న రోజుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉండటంతో పాటు విద్యుత్ ఉత్పత్తి కూడా తగ్గే అవకాశం ఉంది. కాబట్టి బోర్లు, బావుల కింద వరి సాగును పూర్తిగా తగ్గించు కోవాలి. వరికి బదులుగా తక్కువ వ్యయంతో చేతికొచ్చే, ఎండ తీవ్రతను తట్టుకునే పప్పుధాన్యాలు (కందులు, ఉలవలు), నూనెగింజలు (ఆముదం, నువ్వులు), చిరుధాన్యాలు (జొన్నలు, సజ్జలు, కొర్రలు, రాగులు) వంటి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి.సాగు నీటిని మితంగా వినియోగిస్తూ డ్రిప్, స్ప్రింక్లర్ (బిందు, తుంపర సేద్యం) పద్ధతులను పాటించాలి.పడిన ప్రతి వర్షపు చుక్కను కాపాడుకునేందుకు పొలాల్లో మల్చింగ్ పద్ధతి, నీటి గుంటల ఏర్పాటు, పొలం చుట్టూ కందకాలు తవ్వుకోవడం వంటి పనులు చేపట్టాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండారెడ్డి అనిత, కొండారెడ్డి జ్ఞాన్ రెడ్డి, ఉప సర్పంచ్ గుణగోని సైదులుతో పాటు గ్రామానికి చెందిన పలువురు రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు తగ్గ తనయ బ్లెస్సి..!

**○నీట్ - 2026 లో పోతెం బ్లెస్సి ప్రతిభ**

**○ప్రభుత్వ మెడికల్ సీట్ అవకాశం పొందే అవకాశం.?**



**పి.ఏ.పల్లి,జూలై17(జనంసాక్షి ):** పి.ఏ.పల్లి మండలం కేంద్రంలోని పోతెం ఇద్దయ్య - జ్యోతి దంపతుల కుమార్తె పోతెం బ్లెస్సి నీట్ -2026 యందు 456 మార్కులతో 9452 మెరుగైన ర్యాంక్ ఎస్సి విభాగం యందు సాధించి ప్రభుత్వ మెడికల్ కళాశాల యందు సీట్ పొందే అవకాశం ఉందని బ్లెస్సి తల్లి దండ్రులు చెపుతున్నారు. వివరాల కెళ్తే బ్లెస్సి తండ్రి ఇద్దయ్య కనగల్ యందు ఐ కె పి సీసీ గా,తల్లి జ్యోతి జనగాం ప్రభుత్వ ఆసుపత్రి యందు స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.బ్లెస్సి గురుకుల యందు విద్యాభ్యాసం పూర్తిచేసి, కృషి, పట్టుదలతో నీట్ యందు మంచి ర్యాంకు సాధించింది. బ్లెస్సి ర్యాంక్ సాధించడం పట్ల ఉపాధ్యాయులు,గ్రామస్తులు,కుటుంబ సభ్యులు, హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## వర్షాలు కురవాలని సహస్ర కలశ జలాభిషేకం

**రామన్నపేట, జూలై 17 (జనంసాక్షి):** వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ శ్రీ శంభు లింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో గ్రామ రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని "సహస్ర కలశ జలాభిషేకం", "వరుణ జపాలు" మరియు ప్రత్యేక పూజలు చేశారు.తీవ్ర వర్షాభావం కారణంగా పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో, దేవుని కృపతో మంచి వర్షాలు పడి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు స్వామి వారికి అభిషేకం చేశారు. వేద పండితులు వరుణ జపాలు, రుద్రాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాకాల వ్యాధుల పై అప్రమత్తంగా ఉండాలి

## ఎంపీడీవో జలంధర్ రెడ్డి



**వలిగొండ,జూలై 17 (జనంసాక్షి )** మండలంలో ని లోతుకుంట గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో జలంధర్.ఈ సందర్భంగా గ్రామంలోని పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించిన గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా, మురుగు నీరు నిల్వ ఉండకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.దోమల నివారణ చర్యల్లో భాగంగా నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం, పాత టైర్లు, ఖాళీ కొబ్బరి చిప్పలు, తెరిచి ఉన్న ప్లాస్టిక్ డ్రమ్‌లు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, దోమల నివారణ చర్యల్లో భాగస్వాములు కావాలని, వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని ఎంపీడీఓ పరిశీలించారు. లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి నిర్మాణ పనుల స్థితిగతులను తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకునేలా వేగవంతంగా పనులు కొనసాగించాలని లబ్ధిదారులకు సూచించారు. నిర్మాణ పనులకు సంబంధించిన సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గందు రాములు, గ్రామ పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, ఆశా వర్కర్స్, ఆరోగ్య శాఖ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఈనెల 20న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## సిఐటియు మండల కన్వీనర్ , నీలా రామ్మూర్తి

**నేరేడుచర్ల (జనంసాక్షి):** భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 20న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు యారవ శ్రీనివాస్ తో కలిసి శుక్రవారం నేరేడుచర్ల పట్టణంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులను దగా చేస్తున్నాయని మండిపడ్డారు.హెల్త్ టెస్టుల పేరుతో కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు.కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలన్నారు.ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన జీవో నెంబర్ 12 రద్దు చేసి వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు ప్రభుత్వమే అందించాలన్నారు. సిపిఎస్ సంస్థ హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేసి కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వెల్ఫేర్ బోర్డులో ఉన్న 54 వేల పెండింగ్ క్లైమ్ ల నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు.కార్మికుల హక్కుల రక్షణ కోసం కార్మికులంతా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. కార్మికులకు సంక్షేమ పథకాల అమలుకై ఐక్యంగా పోరాడి విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్,జిల్లా కమిటీ సభ్యులు,మండల కోశాధికారి గుంజ రవీందర్, కరీముల్లా, బిక్షం,దుబాయ్ మేస్త్రి, ఈశ్వరయ్య,నరేష్,శివ, కరుణాకర్ తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.






## వర్షాభావంతో రైతాంగం విలవిల.. ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**ప్రత్యామ్నాయ సాయం అందించి రుణభారం నుంచి రైతులను కాపాడాలి**

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్**

మర్రిగూడ,జూలై17 (జనం సాక్షి)

రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురవకపోవడంతో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని, దిగుబడులపై తీవ్ర ప్రభావం పడే పరిస్థితులు నెలకొన్నాయని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు తీవ్ర నిరాశలో ఉన్న ఈ సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ సహాయక చర్యలు చేపట్టి రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.వర్షాభావం కారణంగా రైతులు ఆర్థికంగా కుదేలయ్యే పరిస్థితి ఏర్పడిందని, రుణభారం నుంచి రైతులను గట్టెక్కించేలా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని కోరారు. రైతు వ్యతిరేక విధానాలను విడనాడి రైతుల పక్షాన నిలవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు.గతంలో చర్లగూడెం ప్రాజెక్టు కారణంగా భూములు కోల్పోయిన రైతులకు పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారం, పునరావాస (ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎరువుల అక్రమ విక్రయాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులకు సబ్సిడీ ఎరువులు సకాలంలో అందేలా చూడాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల భిక్షం రెడ్డి, మండల కార్యదర్శి చెల్లం పాండురంగారావు, ఎర్రకొండ నిరంజన్, ఆకుల రఘుమయ్య, జక్కుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులపల్లి నూతన ఎస్సైగా పి. సురేష్ యాదవ్ బాధ్యతల స్వీకరణ

**అక్రమ ఇసుక రవాణా, మత్తు పదార్థాలపై ఉక్కుపాదం ఎస్సై**

మాడుగులపల్లి, జూలై 17( జనంసాక్షి):



మాడుగులపల్లి మండల నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై)గా పి. సురేష్ యాదవ్‌ను ప్రభుత్వం నియమించింది ఇక్కడ గతంలో విధులు నిర్వహించిన కృష్ణయ్య ఇటీవల బదిలీ కాగా, ఆయన స్థానంలో సురేష్ యాదవ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై సురేష్ యాదవ్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు ముఖ్యంగా మండలంలో అక్రమ ఇసుక రవాణా, మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచి ఉక్కుపాదం మోపుతామన్నారు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం చేస్తామని స్పష్టం చేశారు అనంతరం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సురేష్ యాదవ్‌కు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పలువురు ప్రముఖులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనారోగ్యంతో వ్యక్తి ఆత్మాహత్య

చిలుకూరు,జూలై 17 (జనంసాక్షి):



అనారోగ్యం కారణంతో వ్యక్తి ఆత్మాహత్య చేసుకున్న ఘటన శుక్రవారం చిలుకూరు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బద్రరాజు కొండలు(47) అనారోగ్యంతో గత కొంత కాలంగా ఇబ్బంది పడుతున్నాడు. శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉన్న ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మాహత్య చేసుకున్నాడు. కొద్ది సమయం తరువాత ఘటనను కుటుంభ సభ్యులు చూసి పోలీసులకు ఫిర్యాధు చేశారు. మృతుడు భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష

నూతనకల్ జూలై17 (జనంసాక్షి)



మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లపై ఎంపీడీవో సునీత సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హౌసింగ్ పీడీ ఎండి జబ్బర్ అబ్దుల్లా పాల్గొని హట్స్ ఇందిరమ్మ ఇండ్ల పై రివ్యూ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో హరిసింగ్, హౌసింగ్ ఏఈ సాయి సింహ తదితరులు పాల్గొనినారు.

## ఉద్యోగం ఇప్పిస్తానంటూ యువకుడిని వేధించి.. ఆత్మహత్యకు ప్రేరేపించిన మహిళ అరెస్ట్

**రూ.55 వేల వసూలు.. డబ్బులు అడిగితే బెదిరింపులు.. రిమాండ్‌కు తరలింపు**

మర్రిగూడ, జూలై 17 (జనం సాక్షి):



నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామానికి చెందిన చాపల శివ (25) ఆత్మహత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి యువకుడి వద్ద నుంచి రూ.55 వేల వసూలు చేసి, అనంతరం డబ్బులు తిరిగి కోరినప్పుడు మానసికంగా వేధించి, బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇబ్రహీంపట్నం మండలం నానికి చెందిన మంద భారతి అనే మహిళను మర్రిగూడ పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం నిందితురాలిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది.పోలీసుల వివరాల ప్రకారం, ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించిన మంద భారతి, చాపల శివ వద్ద నుంచి దశలవారీగా మొత్తం రూ.55 వేల వరకు తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. అయితే ఉద్యోగం ఇప్పించకపోవడంతో పాటు తీసుకున్న డబ్బును కూడా తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేసినట్లు పోలీసులు వెల్లడించారు.ఉద్యోగం లేదా డబ్బుల విషయమై శివ ప్రశ్నించిన ప్రతిసారి అతనిని దుర్భాషలాడడం, అవమానించడం, బెదిరించడం వంటి చర్యలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. ఈ వేధింపులు భరించలేక తీవ్ర మనస్తాపానికి గురైన శివ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మర్రిగూడ పోలీసులు, సాక్ష్యాలు, సాంకేతిక ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, విచారణలో లభించిన వివరాల ఆధారంగా నిందితురాలి పాత్రను నిర్ధారించి అరెస్టు చేశారు.

ఈ కేసులో ఇతర కోణాల్లో కూడా దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. ఉద్యోగాల పేరుతో ఇదే తరహాలో మరికొందరి వద్ద కూడా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, ఆ అంశాలపై కూడా విచారణ కొనసాగుతోందని, దర్యాప్తు పూర్తయిన అనంతరం పూర్తి వివరాలను వెల్లడిస్తామని పోలీసులు పేర్కొన్నారు.



### ప్రజాస్వామ్య పద్ధతిలో

## విద్యార్థి ప్రతినిధుల ఎన్నికలు

చిలుకూరు,జూలై 17(జనంసాక్షి):

మండల కేంద్రంలోని గ్లోబస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థి ప్రతినిధుల ఎన్నికలను శుక్రవారం ఉత్సాహభరితంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ పట్టేటి రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ఎంతో పటిష్టమైనదని నేటి విద్యార్థులే భావిభారత ఆశాకిరణాలని అన్నారు. సాధారణ ఎన్నికల తరహాలోనే పాఠశాలలో విద్యార్థి ప్రతినిధులు ఎన్నికలు నిర్వహించడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను విద్యార్థులకు పరిచయం చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ప్రజాస్వామ్యం ఓటు విలువ సమర్థత, నిస్వార్థ సేవా భావం కలిగిన నాయకుడిని ఎన్నుకోవాల్సిన అవసరం పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ప్రజాస్వామ్య వ్యవస్థ పై అవగాహన పెంపొందించి ఉత్తమ నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని లక్ష్యంతో ఎన్నికలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ పత్రాలను ఉపాధ్యాయులు, విద్యార్థి ప్రతినిధుల సమక్షంలో లెక్కించి ఫలితాలను ప్రకటించారు. ఈ ఎన్నికల ఫలితాలలో: 9 వ తరగతి ఎస్.యోగేశ్వంత్ ? హెడ్ బాయ్‌గా, 8 వ తరగతి సబీహ హెడ్ గర్ల్ గా 8వ తరగతి కె. రేవంత్ కుమార్ డిప్యూటీ హెడ్ బాయ్‌గా,8వ తరగతి కె. నమ్రత ? డిప్యూటీ హెడ్ గర్ల్ గా ఎన్నికైనట్లు యాజమాన్యం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.



## లప్ప నాయక్ తండా, రాళ్ల జనగాం గ్రామాల్లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మార్నింగ్ వాక్

యాదగిరిగుట్ట జూలై 17 (జనంసాక్షి)

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని లప్ప నాయక్ తండా, రాళ్ల జనగాం గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య. శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి నడుస్తూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. మార్నింగ్ వాక్ అనంతరం తాండ వాసుల తో కలసి సంప్రదాయ ఆహారం జొన్న రొట్టె సోలాయ్ తో సామూహికంగా అల్పాహారం చేశారు.ముందుగా బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం వల్ల భూ నిర్వాసితులుగా మారిన లప్ప నాయక్ తండా వాసులకు దాతర్‌పల్లి సమీపంలో కేటాయించిన పునరావాస స్థలాన్ని ప్రభుత్వ విప్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, తండా ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు ఇతర మౌలిక వసతులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లప్ప నాయక్ తండా వాసులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు ఘన స్వాగతం పలికి, గ్రామ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు వారు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మాడుగులపల్లి మండల ప్రత్యేక అధికారిగా సాహితి నియమకం

మాడుగులపల్లి జూలై 17 (జనంసాక్షి ):

మాడుగులపల్లి జస్ట్ ప్రత్యేక అధికారిగా (మండల్ స్పెషల్ ఆఫీసర్ ) నల్లగొండ జిల్లా ఉపాధి కల్పనాధికారి (డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ) సాహితి నియమితులయ్యారు జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం ఆమెను ఈ పదవిలో నియమించడం జరిగింది.ఇందులో భాగంగా సాహితి శుక్రవారం మాడుగులపల్లి మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఎంపీడీవో వంశీధర్ కార్యాలయ సిబ్బంది ఆమెకు ఘనస్వాగతం పలికారు అనంతరం మండలంలోని పరిపాలనాంశాలు, వివిధ ప్రగతి పనుల వివరాలను ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు.





## విపత్తుల వేళ అప్రమత్తతే ప్రాణ రక్షణ

**ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన కార్యక్రమం**

**ఖమ్మం రూరల్, జూలై 17 (జనంసాక్షి):**
విపత్తులు సంభవించిన సమయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తే ప్రాణ, ఆస్తి నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని నిపుణులు సూచించారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జాతీయ విపత్తు నిర్వాహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) సహకారంతో శుక్రవారం ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో విపత్తుల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భూకంపాలు, అగ్నిప్రమాదాలు, వరదలు తదితర విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన భద్రతా చర్యలపై నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వినయేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ జిల్లా ప్రభాకర్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆటోనగర్ అభివృద్ధిలో సిపిఐ పాత్ర కీలకం

**కాల్వ కబ్జా ఆరోపణలు చేయలేదు..**

**అలైన్‌మెంట్ మార్పుపైనే ప్రశ్నించాం: సిపిఐ**

**ఖమ్మం రూరల్, జూలై 17 (జనంసాక్షి):**
ఆటో నగర్ అభివృద్ధిలో సిపిఐ పాత్ర కీలకమని సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆటోనగర్‌కు సంబంధించి పత్రికలో వచ్చిన కథనంపై వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే సిపిఐ నాయకుల బృందం అక్కడికి వెళ్లి పరిశీలించిందన్నారు. తమ నాయకుడిపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని నిరూపించేందుకే అక్కడికి వెళ్లామని, అంతేకాని శ్రీ సిటీ ఎండీ గరికపాటి వెంకట్రావు కాల్వను కబ్జా చేశారని తాము ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేశారు. కేవలం కాల్వ అలైన్‌మెంట్ మార్పు అంశాన్ని మాత్రమే ప్రస్తావించామని తెలిపారు. అంతేకాకుండా ఆటోనగర్ అభివృద్ధిలో దివంగత సిపిఐ నేత-ప్రగతి కో- ఆపరేటివ్ ఆటోనగర్ మాజీ ఉపాధ్యక్షుడు షాబాద్ నారాయణరెడ్డి పాత్ర కీలకమైనదిగా పేర్కొన్నారు. అలాగే ఆటోనగర్ ఏర్పాటుకు సిపిఐ సహకారం అందించడంతో పాటు ఇప్పుడు ఆటోనగర్ ఏర్పాటైన ప్రాంతం మొత్తం సిపిఐ పార్టీకి చెందిన రైతులదేనన్నారు. ఇప్పటికైనా అవాస్తవాలను ఆపి, వాస్తవాలను విశ్లేషించాల్సిందిగా హితవు పలికారు.

## యువ సంగ్రామ సదస్సుకు తరలి రావాలి



**బీబీనగర్ (జనంసాక్షి):**
నేడు సరూర్ నగర్ లో జరగబోయే బీఆర్ఎస్ పార్టీ యువ సంగ్రామ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం విద్యార్థి విభాగం నాయకులు భారీ ఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్వి భువనగిరి నియోజకవర్గ ఉపాధ్యక్షులు మహమ్మద్ మున్నా శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ యూత్ డిక్లరేషన్ ప్రకటిస్తామని హామీ ఇచ్చి మాట తప్పినందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువ సంగ్రామ సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు.

# బూసురాయి సందర్శించిన తహసిల్దార్

**ఆళ్లపల్లి మండల తహసిల్దార్ గుండు ఉమారాణి**



**ఆళ్లపల్లి జూలై 17( జనంసాక్షి)**
మండల పరిధిలోని ఏజెన్సీలో ఉన్న భూసురాయి గ్రామాన్ని తహసీల్దార్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆళ్లపల్లి మండల తాసిల్దార్ గుండు ఉమారాణి మాట్లాడుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగిందని రేషన్ కార్డులు, క్యాస్ట్, ఆదార్, ఆదాయం, తదితర రెవెన్యూ పరమైన సర్టిఫికెట్ ఇవ్వమని గ్రామ ప్రజలు అడుగగా అర్హులైన వారందరికీ సర్టిఫికెట్లు ఇస్తామని తెలిపారు. దానికి అవసం మైన పత్రాలకు సంబంధించిన వివరాలు లేని వారికి ఎలా సర్టిఫికెట్ లు పొందాలో ప్రజలకు అవగాహన కల్పించారు ముందు రెసిడెన్షియల్ సర్టిఫికెట్ మరియు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ లు ఆళ్లపల్లి రెవెన్యూ కార్యాలయాలంలో తీసు కోవాలని తహసీల్దార్ అన్నారు కావాల్సిన ఆదార్ కార్డులు,రేషన్ కార్డులు,ఓటు లేని వారికి ఓటు హక్కు సైతం కల్పిస్తామని చెప్పారు. ఎస్ఐఆర్ కార్యక్రమం నడుస్తున్నం దున ఆగస్టు 5 తర్వాత మీ దగ్గర ఉన్న పత్రాలు తీసుకుని లేదా ఏమీ లేకున్నా తహసీల్దార్ కార్యాలయం కు రావాలని రెవెన్యూ శాఖ పరమైన అర్హత కలిగిన అన్ని సర్టిఫికెట్ లు జారీ చేస్తామని అన్నారు కార్ అడవిలో ఉన్న భూసురాయి ప్రాంతానికి తహసీల్దార్ వ్యయ ప్రయాసలు పడి ప్రత్యేక చొరవ తీసుకుని వర్షం పడే అవకాశాలు ఉన్నప్పటికీ పెద్ద వెంకటా పురం వరకు కారు అక్కడ నుంచి ద్విచక్ర వాహనంపై వెళ్లి గ్రామ ప్రజలకు, చిన్న పిల్లలకు బిస్కెట్లు, తిను బండారాలు అందజేయడం జరిగిందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటా పురం సర్పంచ్ వజ్జ ఉమా,ఉప సర్పంచ్ కొమరం రాజేష్, సెక్రటరీపెద్ద వెంకటాపురం, సింగారం అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగే శ్రేయస్కరం : ఏఓ కంచర్ల మాధవరెడ్డి

**తానేదారిపల్లి రైతు వేదికలో రైతులకు ప్రత్యేక సదస్సు**

**గుర్రంపోడు, జూలై 17,(జనంసాక్షి)**
ఎల్ నినో ప్రభావం వల్ల నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల క్షీణత నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో శ్రేయస్కరమని వ్యవసాయ అధికారి కంచర్ల మాధవరెడ్డి సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తానేదారిపల్లి రైతు వేదిక నందు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయంగా ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో వర్షాలు కురిసినప్పటికీ చెరువులు పూర్తిస్థాయిలో నిండడం కష్టమని స్పష్టం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో రైతులు పొలం మొత్తం వరి సాగు చేస్తే, పంట ఆఖరి దశలో నీరు అందక పెట్టుబడులు నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రైతులు సాంప్రదాయ వరి



సాగుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో పండే జొన్న, పెసలు, మినుములు, కంది, పొద్దుతిరుగుడు, ఆముదం వంటి పంటలను సాగు చేయాలని పిలుపునిచ్చారు. దీని ద్వారా నీటిని ఆదా చేయడంతో పాటు, ప్రస్తుత మార్కెట్లో మంచి లాభాలు కూడా పొందవచ్చునని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మనోజ్ కుమార్, ధరణి, గ్రామ సర్పంచ్ కంచర్ల యాదమ్మ మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమలగిరి సాగర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా ఆంగోత్ శ్రీను నాయక్ ఎన్నిక



**తిరుమలగిరి (సాగర్ ) జూలై 07, (జనంసాక్షి):**
మండలంలోని నాగార్జున పేట గ్రామానికి చెందిన ఆంబోతు శ్రీను నాయక్ తిరుమలగిరి సాగర్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు లింగారెడ్డి తో పాటు తనకు మద్దతు తెలిపిన మండలంలోని సర్పంచులు, నాయకులు , ప్రజా ప్రతినిధులందరికీ శ్రీను నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు తులసి శౌరి నాయక్, బిక్కు నాయక్, పూల బిచ్యాలు, గోపాల్, శ్రీను, భామిని కస్నా, దస్రు, పున్నమ్మ సైదులు, సక్కా నాయక్, బాలు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, భాష్య నాయక్, చిన్నా నాయక్, అలాగే మండల నాయకులు మేరావత్ మునినాయక్, సరిరాం, నాగేందర్ నాయక్ తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.



## రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలి

**ఆళ్లపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి కుమార్ రాజా**

**ఆళ్లపల్లి జూలై 17(జనంసాక్షి)**
మండల పరిధిలోని రామాంజగూడెం,రాయపాడు గ్రామాల్లో వాతావరణ పరిస్థితులకు ఆధారంగా ఆరుతడి పంటల వైపు మొగ్గుచూపాలని రైతులకు అవగాహన కార్యక్రమం.సహాయ వ్యవసాయ సంచాలకులు మణుగూరు తాతారావు మాట్లాడుతూ రైతు పంటల మార్పిడి చేసుకోవాలని వరికి ప్రత్యామ్నాయంగా అపరాల పంటలు పెసర్లు,మినుములు, బొబ్బర్లు,ఆముదం,జనుము,సజ్జ,జొన్న,వంటి పంటలు వేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించి తెలిపారు.
ఆళ్లపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి కుమార్ రాజా మాట్లాడుతూ మొక్కజొన్న పంటలకు వర్షాభావ పరిస్థితులు తట్టుకునేందుకు వారానికి ఒకసారి నానో యూరియా లేదా నానో డీఏపి19:19:19 లు స్ప్రే చేసుకోవాల్సిందిగా రైతులకు తెలిపారు ఈ కార్యక్రమంలో, వ్యవసాయ విస్తరణ అధికారి సరిత రామంజగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ చంద్రశేఖర్, రామాంజగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పాపయ్య,సేంద్రీయ వ్యవసాయ రైతు పాపారావు,తదితరులు పాల్గొన్నారు.



## రామాలయంలో 21 ఉద్యోగుల నియామకం

**దేవాదాయ శాఖ మంత్రి చేతుల మీదుగా నియామకపత్రాలు అందజేత**

**భద్రాచలం జూలై 17 (జనంసాక్షి)**
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో 21 మంది మతపరమైన ఉద్యోగులను నియమించి వారికి నియామక పత్రాలను శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ, రెవిన్యూ శాఖ కార్యదర్శి శైలజరామయ్యర్, కమిషనర్ హనుమంతరావు చేతుల మీదుగా అందజేశారు. హైదరాబాద్‌లోని తుల్జాభవన్‌లో జూన్ 13న రామాలయంలో 21 పోస్టులకు సంబంధించి 130 మంది వరకు తమ విద్యార్హత, నైపుణ్యాల ఆధారంగా రాత, ప్రతిభ పరీక్షకు హాజరయ్యారు. అర్చక, దివ్యప్రబంద పారాయణం, కృష్ణ యజుర్వేదం, పారాయణదారు, డోలు, సన్నాయి, మృదంగం, సహాయ వంటస్వామి, పరిచారక విభాగాల్లో ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు. ఎంపికైన 21 మందికి శుక్రవారం హైదరాబాద్‌లో దేవాదాయశాఖ విభాగంలోకి తీసుకుంటూ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ పూర్తి పారదర్శకంగా నియామక ప్రక్రియ జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ జ్యోతి, శ్రీనివాసరావు, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు, దేవాదాయ శాఖ సలహాదారు గోవింద హరి, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ చీఫ్ ఎగ్జామినర్ శ్రీరామ ఘనపాటి, సీతా డైరెక్టర్ విజయ రాఘవాచార్యులు, యాదగిరిగుట్ట ఈవో భవాని శంకర్‌లు పాల్గొన్నారు.



## కొత్తలంక పల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన వ్యక్తి

**పెనుబల్లి, జులై 17 (జనంసాక్షి)**

పెనుబల్లి మండలం కొత్త లంకపల్లి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు.వివరాలకు తల్లాడ మండలం రామానుజవరం గ్రామానికి చెందిన జంగం రత్నాకర్(35) అనే వ్యక్తి సత్తుపల్లి లో చదువుతున్న తన కుమారుని చూడడానికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో కొత్త లంకపల్లి వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో రత్నాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు.వి ఎం బంజర్ పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### రాజాపురం నుంచి ఐఐటీ ఖరగ్‌పూర్‌కు..

## చరణ్ సంజయ్ విజయపతాకం

### జేఈఈ అడ్వాన్స్‌డ్ - 2026 లో ప్రతిభ...

### గ్రామం నుంచి తొలి ఐఐటీ విద్యార్థిగా అరుదైన ఘనత

**అన్నపురెడ్డిపల్లి, జూలై 17 (జనంసాక్షి)**



రాజాపురం గ్రామానికి చెందిన తేజావత్ చరణ్ సంజయ్ జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ (అడ్వాన్స్‌డ్)?2026 పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ఐఐటీ ఖరగ్‌పూర్లో సీటు సాధించాడు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అర్హత సాధించిన అనంతరం జోసా కౌన్సెలింగ్ ద్వారా ఐఐటీ ఖరగ్‌పూర్ లో ప్రవేశం పొందడం విశేషం.చరణ్ సంజయ్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి 1000 మార్కులకు 990 మార్కులు సాధించి తన విద్యా ప్రతిభను చాటుకున్నాడు. అదే కృషి, పట్టుదలతో జేఈఈ అడ్వాన్స్‌డ్‌లోనూ విజయాన్ని అందుకుని ఐఐటీలో సీటు దక్కించుకున్నాడు.ముఖ్యంగా రాజాపురం గ్రామం నుంచి ఐఐటీలో సీటు సాధించిన తొలి విద్యార్థిగా చరణ్ సంజయ్ నిలవడం గ్రామానికి గర్వకారణంగా మారింది. ఆయన తల్లిదండ్రులు ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు కావడంతో కుమారుడి విజయంపై కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.చరణ్ సంజయ్ సాధించిన ఈ విజయాన్ని గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందిస్తూ, అతను మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ విజయం గ్రామీణ విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు.

## అడవి మల్లెల గ్రామపంచాయతీని సందర్శించిన ట్రైనీ డిపిఓ

**పెనుబల్లి, జులై17 (జనం సాక్షి)**



మండల పరిధిలోని అడవిమల్లేల గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శిక్షణలోవు న్న జిల్లా పంచాయతీ అధికారి రవిరాజ్ కుమార్ శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ రికార్డులను ఆయన పరిశీలించారు. గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుధ్య పనుల గురించి అభివృద్ధి పనుల గురించి గ్రామపంచాయతీ సర్పంచ్ మందడపు.లీలావతి, కార్యదర్శి మహేష్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహణ మీద అనేక సూచనలు సలహాలు చేశారు.అనంతరం గ్రామపంచాయతీ లోని అడివిమల్లెల విలేజ్ పార్క్ ను,పల్లె ప్రకృతి వనాన్ని, అవెన్యూ ప్లాంటేషన్ ను ఆయన సందర్శించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విలేజ్ పార్క్ పల్లె ప్రకృతి వనం నిర్మాణం నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేసి పాలకవర్గాన్ని, గ్రామపంచాయతీ కార్యదర్శిని, సిబ్బందిని అభినందించారు. రవి రాజ్ కుమార్ వెంట మండల పంచాయతీ అధికారి వీరాస్వామి తదితరులు ఉన్నారు.

# రేపటి కోసం పచ్చని భవిష్యత్తుని నిర్మిద్దాం

### స్మార్ట్ కిడ్జ్ లో మొక్కలు నాటిన చిట్టి చేతులు - నేడు చెట్టు నాటుదాం ..

- ❍అంటూ నినదించిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు..
- ❍ఆనంద ఉత్సవాలతో వన మహోత్సవ సంబురం
- ❍ఆకట్టుకున్న చిన్నారుల వనమహోత్సవ చైతన్య ర్యాలీ
- ❍హాజరైన కార్పొరేషన్ హార్టికల్చర్ అధికారి రాధిక



**ఖమ్మం జూలై 17, (జనంసాక్షి) :**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆవరణం శు క్రవారం చిట్టి చేతుల వన మహోత్సవ సంబరంలో మురిసిపోయింది. చిన్నారులు వనమహోత్సవ వేడుకను ఆనందోత్సవాలతో నిర్వహించారు. పాఠశాల చిన్నారులు పాఠశాల మైదానంలో, రహదారులకు ఇరువైపులా పలు రకాల మొక్కలను నాటారు. నీడనిచ్చే మొక్కలు, పండ్ల మొక్కలు, అందంగా పూలతో ఉండే మొక్కలు, తదితర వివిధ రకాల మొక్కలను నగరంలోని వేరువేరు ప్రాంతాలలో నాటారు. మొక్కలతో నగరంలో పాఠశాల విద్యార్థులు వనమహోత్సవ చైతన్య ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి ప్రారంభమైన విద్యార్థులు ర్యాలీ నగరంలోని ప్రధాన రహదారుల గుండా నిర్వహించి ప్రజలను వనమహోత్సవం గురించి చైతన్యపరిచారు. పాఠశాలలో మొక్కల ప్రయోజనాలను వివరిస్తూ ఇద్దరు విద్యార్థులు ప్రదర్శించిన లఘు నాటిక అందరిని ఆలోచింపజేసింది. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య వనమహోత్సవ ర్యాలీని ప్రారంభించగా ఖమ్మం కార్పొరేషన్ హార్టికల్చర్ అధికారిని రాధిక ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ హార్టికల్చర్ అధికారిని రాధిక మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సంకల్పంతో నిర్వహించాలని కోరారు. మొక్కలు పెంచడం ద్వారా మనకు దీర్ఘకాలంగా ప్రాణవాయువు లభిస్తుందని పేర్కొన్నారు. స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు వనమహోత్సవాన్ని వేడుకోగా నిర్వహించడం ద్వారా ఇతర పాఠశాలల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం సామాజిక బాధ్యతతో నిర్వహిస్తున్నామని, ఈ ప్రాంతంలోని పెరిగిన చెట్లు తమ పాఠశాల



విద్యార్థులు గతంలో నాటిన మొక్కల వల్లనే ప్రయోజనం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ ఇంటి ముందు తమ పుట్టినరోజున తప్పనిసరిగా మొక్కలు నాటి పెంచాలని కోరారు. అనంతరం విద్యార్థులందరికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతుల కల నెరవేరింది..

### ఇది రైతు ప్రభుత్వం: ఎమ్మెల్యే జారే

**చంద్రుగొండ, జులై 17( జనంసాక్షి):**

రైతుల కల నెరవేరింది. వర్షాభావ పరిస్థితుల్లో కూడా పంటలు పండటానికి అనుగుణంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా సమీప ప్రాజెక్టులకు చెరువులకు నీరు తాత్కాలికంగా పంపిణీ కార్యక్రమాన్ని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం ప్రారంభించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ఏర్పాటుకు సమయం పడుతుండడంతో రైతులు వర్షా వా పరిస్థితి వల్ల వరి నారు ఎండిపోతుందని పంటలు పండించుకోలేని పరిస్థితి ఏర్పడిందని అశ్వరావుపేట ఎమ్మెల్యే జార ఆదినారాయణ దృష్టికి తీసుకు వెళ్లడంతో వడివడిగా మద్దుకూరు కెనాల్ వద్ద మద్దుకూరు ప్రాజెక్టుకు మరో నాలుగు చెరువులకు నీరు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి శుక్రవారం ప్రారంభించడంతో రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారి ఆదినారాయణ మాట్లాడుతూ రైతుల ప్రభుత్వాన్ని రైతుల కోసం ఎటువంటి కార్యక్రమాలను చేపడతామని రైతులు అధైర్పడవద్దని ఇప్పటికే రైతు భరోసా అందిస్తూ రైతులకు వెన్నుదన్నుగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ అని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే జారె కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగుండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నల్లమోతు వెంకటరమణ, కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి బోజ్యానాయక్ తుమ్మలపల్లి సురేష్ సారేపల్లి శేఖర్ గుగులోతు బాబు దారం గోవిందరెడ్డి ఇస్లావత్ రుక్మిణి, కుంజ వెంకటేశ్వరరావు సుంద్రు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావం పై రైతులకు అవగాహన

### వరికి బదులు చిరుధాన్యాల పంటలు వేసుకోండి

### తేమ లేకుండా ఎరువులు వాడొద్దు

### కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ భరత్

**టేకులపల్లి, జులై 17(జనంసాక్షి):**

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్ నినో ప్రభావం పై టేకులపల్లి మండలంలో రైతులకు వేసుకోవలసిన పంటలపై ముమ్మరంగా అవగాహన కల్పిస్తున్నారు. శుక్రవారం నరసాయి గూడెం గ్రామం లో కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ భరత్ ఎల్ నినో ప్రభావం వలన వర్ష పాతం తగ్గే అవకాశం అలాగే పంట దిగుబడు ల్లో తగ్గుదల ఉండవచ్చని రైతులకు ఎల్ నినో ప్రభావం గురించి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో తెలిపారు.రైతులు కాలువలు, చెరువు ఆయకట్టు ప్రాంతాల్లో నీటి లభ్యతను బట్టి వరికి బదులుగా కందులు మినుములు, నువ్వులు అలసందలు, ఆముదం, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలు పండించాలని తెలిపారు.వరిలో తక్కువ కాలం లో కోతకు వచ్చే తెలంగాణ సోనా, కే ఎన్ ఎం 7715, సిద్ధి రకాలను వేసుకోవాలని తెలిపారు.భూమిలో తేమ ఏర్పడే వరకు ఎరువుల వినియోగా న్ని వాయిదా వేయాలని,దీర్ఘ కాలిక పొడి పరిస్థితి లో 2 శాతం యూరియా లేదా 1శాతం పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని ఆకుల పై పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.ప్రత్తి పంటలో శనగ పచ్చ పురుగు ఆశించడం గమనించి రైతులు ప్రత్తి కి క్లోరోపైరిఫోస్ 500ఎశ్రీ లేదా ఏసీఫేట్400గ్రాములను 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏవో అన్నపూర్ణ, ఏ ఈ ఓ గౌస్, అగ్రికల్చర్ స్టూడెంట్స్, రైతులు పాల్గొన్నారు.





## తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి జిల్లా ఇంఛార్జిగా ఇరుగు కిరణ్

**నూతనకల్ జూలై16( జనంసాక్షి)**

తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి సూర్యాపేట జిల్లా ఇంఛార్జిగా ఇరుగు కిరణ్ నియమితులయ్యారు అని తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్ సన్, ప్రధాన కార్యదర్శి పిండిగ వెంకన్న అలియాస్ తెలంగాణ వెంకన్న ఈ నియామక పత్రాన్ని గురువారం కిరణ్ కు అందజేశారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న కిరణ్ భవిష్యత్తులో ఉద్యమ కారుల సంక్షేమం కోసం కూడా కృషి చేస్తారని రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్ సన్ ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచే మలిదశ ఉద్యమంలో పాల్గొన్న కిరణ్ ఉమ్మడి నల్గొండ జిల్లాలో కీలకంగా పని చేశారు. సకల జనుల సమ్మె, సాగర్ హారం, సడక్ బంద్, సంసద్ యాత్ర, మిలియన్ మార్చ్ కార్యక్రమాలు విజయవంతం చేయడానికి తనవంతుగా కిరణ్ కృషి చేశారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిండిగ వెంకన్న తెలిపారు. తనపై నమ్మకం ఉంచి సూర్యాపేట జిల్లా ఇంఛార్జిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్ సన్, ప్రధాన కార్యదర్శి పిండిగ వెంకన్న కు ఈ సందర్భంగా కిరణ్ ధన్యవాదాలు తెలిపారు.

## గాలిబ్ సేవాస్ఫూర్తి కి ఘన నివాళి

### మదర్ థెరిస్సా ఆశ్రమంలో అన్నదానం



**ఖమ్మం, (జనంసాక్షి) :** గాలిబ్ ఐదో వర్ధంతి సందర్భంగా ఆయన సేవా భావాన్ని స్మరించుకుంటూ స్థానిక మదర్ తెరిసా ఆశ్రమంలో తెలంగాణ నూర్ భాషా దూదేకుల రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ బాషా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని వృద్ధులు, నిరాశ్రయులకు ప్రేమతో భోజనాలు అందించి గాలిబ్ సేవాస్ఫూర్తికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాషా మాట్లాడుతూ నాయకులు, సమాజంలో మానవత్వం, సేవాభావం, పరస్పర సహకారమే నిజమైన సంపద అని పేర్కొన్నారు. గాలిబ్ సమాజ సేవకు ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిచ్చారని, ఆయన చూపిన బాటలో నడుస్తూ పేదలు, అనాథలు, వృద్ధులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవీయ విలువలను పెంపొందిస్తాయని, భవిష్యత్‌లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నూర్ భాషా దూదేకుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రహీం, రాష్ట్ర ఉపాధ్యక్షులు లాల్జాన్ పాషా, రాష్ట్ర జేఏసీ ప్రధాన కార్యదర్శి జానీ మియా, సీనియర్ నాయకులు సిద్ధ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జానీ బేగం, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ షకీనాబి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రహీం పాషా, ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫరీద్, సీనియర్ నాయకులు సైదులు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ బాషా, ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి సైదా హుస్సేన్, సంఘం సీనియర్ మహిళా నాయకురాలు షేక్ నాస్ బేగం, యువ నాయకులు పోలిశెట్టిగూడెం సైదులు, కొండపల్లి మండల నాయకులు మౌలాలి, ఖమ్మం జిల్లా నాయకులు సాయిబు హుస్సేన్, పలువురు నాయకులు, కార్యకర్తలు, సామాజిక సేవకులు పాల్గొన్నారు.





### కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

## రాజీనామా చేయాలి

### సీనియర్ నాయకులు శ్రీరామనేని నాగేశ్వరరావు

దేశంలో విద్యార్థుల భవిష్యత్తు కొరకు నీటి పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పులు సరి చేయాలని, పరీక్ష నిర్వహణలో నిజాయితీ ఉండాలని, 20 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న విజ్ఞాన వేత పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్ చుక్ సంఘీభావంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుండి ర్యాలీగా మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. సీనియర్ నాయకులు యస్ నాగేశ్వరావు మాట్లాడుతూ. మనదేశంలో మూడు సంవత్సరాలుగా నీట్ నిర్వహణ పాలకవర్గాలు నిర్లక్ష్యం కారణంగా పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. విద్యార్థుల తరపున 20 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న కళ్ళుండి చూడలేని చెవులు ఉండి వినలేని ఈ దేశం గుట్టిపాలనలో ఇంతటి క్రూరత్వాన్ని చూడలేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఓటర్ల పైన కేంద్ర ప్రభుత్వం తప్పులు చేసిందని చాలామంది ఓట్లు తొలగించే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. దేశంలోని మేధావులు దేశం ప్రమాదంలో ఉందని చెబుతున్నారని, ముఖ్యంగా హిందూ మతం, దేశ రాజ్యాంగం, పరీక్షల నిర్వహణ ప్రమాదంలో ఉందని అన్నారు. శనివారం నీట్ విద్యార్థులకు సంఘీభావంగా పట్టణంలోని వైద్యుల విద్యావేత్తలు విద్యార్థుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మొగిలి శ్రీను, పుష్ప పండు, యన్ పవన్, జీవన్, కృష్ణమూర్తి, బొడ్డు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మల నాగలక్ష్మి మృతి బాధాకరం

### దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**పి.ఏ.పల్లి,జూలై 17(జనంసాక్షి)**

పి.ఏ.పల్లి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిమ్మల నాగలక్ష్మి మృతి పట్ల దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు.శుక్రవారం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చేరుకున్న ఆయన నాగలక్ష్మి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా నాగలక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,ఆమె కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఆయన వెంట సర్పంచులు సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,రాయణబోయిన శ్రీను,బిఆర్ఎస్ నాయకులు అర్వపల్లి నర్సింహా,తోటకూరి పరమేష్,ఎర్ర యాదగిరి, వంగాల కృష్ణా రెడ్డి,నిమ్మల విష్ణు,రమావత్ శ్రీను తదితరులు ఉన్నారు.

## ఎస్ఆర్ నల్లగొండ బ్రాంచ్ నుంచి 12 మందికి ఎంబీబీఎస్ సీట్లు

### జోనల్ ఇంచార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి..



**నల్లగొండ,జూలై 17(జనంసాక్షి):**

కేంద్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన నీట్ రీ-టెస్ట్ ఫలితాల్లో నల్లగొండలోని ఎస్ఆర్ విద్యా సంస్థలు మరోసారి అద్భుత ఫలితాలు సాధించాయి.ఎస్ఆర్‌లో నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ పొందిన విద్యార్థి వీరయ్యగారి సాహ్యా దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా 9వ ర్యాంకు సాధించడంతో పాటు దక్షిణ భారతదేశం, తెలుగు రాష్ట్రాల్లో తొలి ర్యాంకును కైవసం చేసుకుని సంస్థకు,జిల్లాకు గర్వకారణంగా నిలిచాడు.మొత్తం 720 మార్కులకు గాను 705 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు.ఈ సందర్భంగా ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్‌రెడ్డి విద్యార్థిని పుష్పగుచ్ఛం అందించి ఘనంగా అభినందించారు. అనంతరం చైర్మన్ వరదారెడ్డి మాట్లాడుతూ ఈ విజయం విద్యార్థి కృషితో పాటు అధ్యాపకుల అంకితభావం,క్రమశిక్షణతో కూడిన బోధనకు నిదర్శనమని పేర్కొన్నారు.నాణ్యమైన శిక్షణ అందించడం వల్లే ప్రతి ఏడాది ఎస్ఆర్ విద్యార్థులు జాతీయ స్థాయిలో మెరుగైన ర్యాంకులు సాధిస్తున్నారని తెలిపారు.అదేవిధంగా ఎస్ఆర్ నల్లగొండ బ్రాంచ్ నుంచి ఈ ఏడాది నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ పొందిన 16 మంది విద్యార్థుల్లో 12 మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించడం విశేషం.విద్యార్థులలో జోహా ? 521, మల్లికార్జున్ ? 513, సాయి హర్షిత ? 488, అనిత ? 483, దివ్య ? 454, లక్ష్మీసుధ ? 450, వైష్ణవి ? 447, ఉష ? 444, బుష్రా ? 424 మార్కులు సాధించగా, నందిని, రాజు, సుష్మితలు కూడా 400కు పైగా మార్కులు సాధించి ఎంబీబీఎస్ ప్రవేశాలకు అర్హత పొందారు.విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఎస్ఆర్ నల్లగొండ బ్రాంచ్ జోనల్ ఇన్‌చార్జి దోనాల శ్రీనివాస్‌రెడ్డి పుష్పగుచ్ఛాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టపడి చదివి డాక్టర్ కావాలనే లక్ష్యాన్ని సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో వైద్య రంగంలో రాణించి సమాజానికి ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా విద్యా ర్థులు నిరంతరం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జోనల్ ఇన్‌చార్జులు సతీశ్‌రెడ్డి, బీరప్ప, ప్రిన్సిపల్ మనోజ్‌రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొని విజయోత్సాహాన్ని పంచుకున్నారు. ఎస్ఆర్ విద్యా సంస్థల విద్యార్థులు మరోసారి జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చడం పట్ల సంస్థ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.

## బాధిత కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

### పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సునీత

**మోటకొండూరు,జులై 16(జనం సాక్షి):**

ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గురువారం మోటకొండూరు మండలంలో పర్యటించారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెం, తెర్యాల గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను ఆమె కలిసి పరామర్శించారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ ఆడెపు విజయ భర్త ఆడెపు స్వామి ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి కాలికి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ప్రస్తుతం తమ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను సునీత పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే, తెర్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకుడు పంజాల సాయి కిరణ్ గౌడ్ తండ్రి పంజాల బిక్షపతి గురువారం ఉదయం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సునీత వారి నివాసానికి చేరుకుని, బిక్షపతి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

## టేకులపల్లి లో నూతన గ్రంథాలయ భవనానికి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి శంకుస్థాపన



**టేకులపల్లి, జూలై 17(జనంసాక్షి):** గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఇతర గ్రూపులకు సంబంధించిన పోటీ పరీక్షలకు సన్నద్ధం అవడానికి వారికి ఇతర జనరల్ నాలెడ్జ్ కి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉండేలా అధునాతన సౌకర్యాలతో గ్రంథాలయం నిర్మాణం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని గిరిజన విద్యార్థినీ విద్యార్థులే కాకుండా గ్రూప్స్ ప్రిపేర్ అయ్యే విద్యార్థులు ఎవరైనా గ్రంథాలయంకు వచ్చి అందుబాటులో ఉన్న పుస్తకాలు చదువుకొని పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని, గిరిజన ప్రాంత విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిగమించడానికి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో అసిస్టెంట్ టు ఐటీడీఏ నిధుల నుండి 35 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య,ఐటీడీఏ పీవో బి రాహుల్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రంథాలయాలు సమాజ అభివృద్ధికి, విద్యార్థుల విజ్ఞాన వికాసానికి, యువత పోటీ పరీక్షల సన్నద్ధతకు ఎంతో కీలకమైన కేంద్రాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన గ్రంథాలయ సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థులు, యువత, ఉద్యోగార్థులు, పుస్తక ప్రియులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించడంలో భాగంగానే ఈ నూతన గ్రంథాలయ భవన నిర్మాణాన్ని చేపట్టామని, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. మారుమూల ప్రాంతాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు ఇతర పోటీ పరీక్షల కు ప్రిపేర్ అవడానికి అధునాతన సౌకర్యాలతో ముఖ్యంగా ఐటిడిఏ నిధులతో గ్రంథాలయం నిర్మాణానికి చేయూత అందించిన ఐటీడీఏ పిఓ రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆమె అన్నారు. కాంపిటేటివ్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా గ్రంథాలయం లో అందుబాటులో ఉంచిన కాంపిటేటివ్ పరీక్షల పుస్తకాలను ప్రతిరోజు ఒక గంట సమయం కేటాయించుకొని చదువుకొని కాంపిటేటివ్ పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబు, తహసిల్దార్ ఎల్ వీరభద్రం, ఎంపీడీఓ శ్రీదేవి ,ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్, స్థానిక ప్రజా ప్రతినిధులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాభావంతో బీళ్లుగా మారిన ఎగువ ప్రాంతాలు

## గోదావరి జలాలతో కళకళలాడుతున్న దిగువ ప్రాంతాలు

## వెలవెలబోతున్న రాతోని ఆయకట్టు :ఎండిపోతున్న నారుమళ్లు



**పెనుబల్లి, జూలై 17(జనంసాక్షి)** వర్షాభావ పరిస్థితులతో రైతులు కుదేలవుతున్నారు. జూన్ మొదటి వారంలో అడపాదడపా వర్షాలు పడడంతో రైతులు దుక్కులు దున్ని వరి నారు పోశారు. ఆ తర్వాత వర్షాలు ముఖం చాటేయడంతో నారుమళ్లు ఎండిపోతున్నాయి. సాగర్ కాల్వ కింద, మెరక ప్రాంతాల్లో బోర్ల కింద మాత్రమే నాట్లు మొదలయ్యాయి. పెనుబల్లి మండలం అత్యధిక భాగంలో వరి సాగు చేసే రైతులు వర్షాధారం మీదే ఆధారపడతారు. మండల కేంద్రంలోని పెనుబల్లి రాతోని చెరువు, చుట్టుపక్కల గ్రామాల చెరువులన్నీ చుక్క నీరు లేక వెల వెల పోతున్నాయి. ఈ ఏడాది నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సీతారాం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అనుసంధానం చేశారు. ఆ జలాలను లంకాసాగర్ మధ్య తరహా నీటి పారుదల ప్రాజెక్టులోకి మళ్లించడంతో ఆ ప్రాజెక్టు కింద వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మండలంలోని మెరక ప్రాంతాలైన పెనుబల్లి,గంగదేవిపాడు, రామచంద్ర రావు బంజర, లింగగూడెం,ఉప్పలచలక, భవన్నపాలెం, యడ్ల బంజర,మండాలపాడు, చౌడవరం, ఏరుగట్ల తదితర ప్రాంతాల్లో దున్నిన దుక్కులు బీడు భూములుగా మారిపో తున్నాయి. జూన్, జులై వర్షాలతో కళకళలాడాల్సిన చెరువులు బీటలు వారుతున్నాయి. కళ్ల ముందే నారుమళ్లు ఎండిపోతుండడంతో రైతులు నిస్సహాయ స్థితికి నెట్టబడుతున్నారు. ఎన్ ఎస్పీ పై ఉన్న తాళ్లపెంట, పెనుబల్లి ఎత్తిపోతల పథకాల ట్రాన్స్ ఫార్మర్లు చోరీకి గురవడంతో వాటి కింద ఆయకట్టు రైతులు కూడా వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ విధంగా ఒకపక్క మండలంలో దిగువ ప్రాంతాలు గోదావరి జలాలతో పచ్చగా కళకళలాడుతున్నాయి. మరో ప్రక్క ఎగువ ప్రాంతాలు వర్షాభావంతో నోళ్లు తెరుచుకొని విల విల లాడుతున్నాయి.



# మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ స్పెషల్ ఫేస్ అడ్మిషన్లు ప్రారంభం

**మధిర, జూలై 17 (జనంసాక్షి):** మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు సంబంధించిన దోస్త్ స్పెషల్ ఫేస్ అడ్మిషన్లు ఈ నెల 20 నుంచి ప్రారంభం కానున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పెషల్ ఫేస్ లో రిజిస్ట్రేషన్లు ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించబడతాయని, వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునేందుకు ఈ నెల 27 వరకు అవకాశం ఉంటుందని తెలిపారు. ముందస్తు దశల్లో దోస్త్ రిజిస్ట్రేషన్ చేసుకోలేకపోయిన విద్యార్థులు ఈ స్పెషల్ ఫేస్ ద్వారా దరఖాస్తు చేసుకుని డిగ్రీలో ప్రవేశం పొందవచ్చని సూచించారు. అర్హులైన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయనీ, అత్యుత్తమ విద్యా వాతావరణం, ఆధునిక సౌకర్యాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకత్వంతో కూడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో చేరి తమ ఉన్నత విద్యకు బలమైన పునాది వేసుకోవాలని విద్యార్థులకు ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. ఇతర వివరాల కోసం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి (9440257256), వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి జి. అరుణ (9441786508), దోస్త్ సమన్వయకర్త డా. ఎస్. ఇందిర (9553359879), డా. పి. సుజాత



(9177734879)లను సంప్రదించాలని తెలిపారు.

# అంగన్వాడీ నియామకాల్లో రాజకీయ జోక్యం వద్దు

## సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్



**మర్రిగూడ, జూలై 17( జనం సాక్షి )** చింతపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మర్రిగూడ మండలంలో అంగన్వాడీ టీచర్, ఆయా పోస్టుల నియామకాలను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని యరుగండ్లపల్లి గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ అధికారులను కోరారు. ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ మేరకు మండలంలో 5 అంగన్వాడీ టీచర్ పోస్టులు, 4 ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరించగా, టీచర్ పోస్టులకు 67 మంది, ఆయా పోస్టులకు 24 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం అధికారులు ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన (వెరిఫికేషన్) నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ మాట్లాడుతూ, నియామకాల్లో రాజకీయ సిఫారసులు, వ్యక్తిగత ఒత్తిళ్లు, ఇతర ప్రలోభాలకు తావు లేకుండా అర్హత, మెరిట్ ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుని ఉద్యోగాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు అంగన్వాడీ ఉద్యోగాలు మంచి అవకాశమని, అలాంటి అవకాశాలను రాజకీయ పలుకుబడి ఉన్న వారికి కట్టబెడితే నిజమైన అర్హులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేసి, ప్రతి దరఖాస్తును సమాన దృష్టితో పరిశీలించి మెరిట్ జాబితా ఆధారంగా ఎంపికలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. నియామక ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటిస్తే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# నీటి సంరక్షణే భవిష్యత్‌కు భరోసా

## మధిరలో భారీ అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమం




**మధిర, జూలై 17 (జనంసాక్షి):** భారత ప్రభుత్వం చేపట్టినజల్ సంచయ్ జన్ భగీధరీవాన నీటినిఒడిసిపట్టండి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మధిర మున్సిపాలిటీ కార్యాలయంలో నీటి పరిరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రతిజ్ఞ కార్యక్రమం, అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. మధిర మున్సిపల్ కమిషనర్ కే సామ్యూల్ పాల్, మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత రామనాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది నీటి వనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి పట్టణ ప్రధాన వీధుల గుండా నిర్వహించిన ర్యాలీలో నీటి వృథాను నివారించడం, వర్షపు నీటిని సంరక్షించడం, భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడాల్సిన అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ సిబ్బంది, ఆర్పీలు (రిసోర్స్ పర్సన్స్) తదితరులు పాల్గొన్నారు. అధికారులు ప్రజలు నీటిని పొదుపుగా వినియోగిస్తూ జల సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.